
PROPHETIC
REVELATION

St. Augustine thought he had found
The sin by which mankind is bound:
"It was not," so said he,
"The fruit on the tree,
But the lust of the pair on the ground."
Was he right?

# ఆది పాపము

## (THE ORIGINAL SIN)



సర్ప
సంతానమును
గూర్చిన
అధ్యయనము

వినుటకు చెవిగలవాడు వినునుగాక!

# PROPHETIC*REVELATION

**Ghim Moh Estate Post Office • Box 333**
**Republic of Singapore 912742**

**Internet Website address: www.propheticrevelation.net**
[Mirror site: www.propheticrevelation.com

Email address: richardgan@propheticrevelation.net

**First Print in Telugu - 2010** **Copies : 1000**





This brochure is made available to you through the Love and contributions of the Believers of the *Endtime Message* around the world. It is published and distributed by **PROPHETIC*REVELATION** with the prayer that the Word presented in the message will become a Living Revelation to you and that you may stand and bear the Name of the Lord Jesus Christ faithfully before all men.

Additional copies of this or any previous issue will be supplied FREE upon request, while stocks last, to individuals desiring to know the *'Message of the Hour'*.

~~~~~~~~~~~~~~~~~~~~~~~~

Any offering intended for this Ministry must be made payable in Singapore dollars to Richard Gan only. Nothing else must be written on the cheque, bank draft, postal order or money order. **PROPHETIC*REVELATION** is not a society or a religious organisation and, therefore, does not have a banking account. All offerings are gratefully acknowledged and, unless otherwise specified, are used to defray the printing costs of this brochure.

Additional copy of this particular brochure may be available.
**Pastor B. Sadanandam,** Ambedkar Nagar, Pedakakani Post,
Guntur Dist. (A.P.) - 522 509. Cell : 9247520978


**This brochure cannot be sold or used in any way for the soliciting of funds.**



Published by Richard L. S. Gan

Printed by : పాస్టర్ బి. సదానందం, అంబేద్కర్‌నగర్, పెద్దకాకాని పోస్ట్, గుంటూరు జిల్లా, **522 509**

Designed and Printed at: Esther Graphics, SriNagar, Guntur - 2, Cell: 9949809606
~~~~~~~~~~~~~~~~~~~~~~~~

# ముందుమాట

అది పాపమును గురించి నేను వెలుబుచ్చిన అభిప్రాయములను సవాలు చేసిన ఒక స్నేహితునికి యిచ్చిన సమాధానములను మరింతగా మెరుగుపరచి ఈ పుస్తకముగా రూపొందించడం జరిగింది. ఈ యొక్క స్నేహితుడి వాదన ఏమిటంటే మనిషి పాపం చేయటం అంటే పండు తినడమే అని. పాపం చేయుట అనేది ఆచార పూర్వక సంఘాల బోదన ప్రకారముగా మాట్లాడుట జరిగింది. అయితే ఈ విషయం పుస్తక రూపంలో ఉండాలని నా కోరికగా ఉండేది. 1971లో ఈ విషయమై దేవుడు నాకు కలిగించిన ప్రేరేపణతో 1981లో ఒక కరపత్రం ముద్రించాను. ఆ కరపత్రం పై వచ్చిన విమర్శలను స్వీకరించి వాటి ద్వారా మరింతగా ఆది పాపము అనే అంశాన్ని విపులంగా ఆధారాల పూర్వకముగా తెచ్చుచున్నాను. ఎందుకనగా ఈ పుస్తకమును చదివే నీవు సత్యమును వెదకాలని కోరుతున్నాను. నేడు ఆచార పూర్వక సంఘాలు వాటి అనువంశిక బోధలు లేఖనాలలోని సత్యమును వెదుకులాగున మనలను నడిపించలేవు గనుక దేవుడు మనకందరికి వాక్యపు వెలుగులో ఆదిపాపమును గురించిన సత్యముయొక్క ప్రత్యక్షత కలుగచేయమని దేవున్ని ప్రార్థిస్తున్నాను.

అయితే ఓ స్నేహితుడా నీవు ఆచార పూర్వకమైన బోధన లో పేరుకు మాత్రం క్రైస్తవునిగా సంఘ శాఖలను అనుసరించువాడిగా వున్నావా? అయినప్పటికీ నీవు ఈ పుస్తకంలోని ప్రశ్నలకు సమాధానం తెలుసుకోవలసివున్నవాడవే. వీటిని జాగ్రత్తగా చదివి ప్రతి ప్రశ్నను దేవుని వాక్యముతో సరిచూసుకో.

ఒక్క విషయమై మనం జాగ్రత్తపడాలి. కొన్ని బోదలు సత్యవిషయమై భ్రాంతి కలుగచేస్తాయి. ఎందుకంటే అవి సంఘశాఖల పారంపర్యమైన సహవాసాలు కనుక. "దేవుని యెదుట యోగ్యునిగాను సిగ్గు పడనక్కరలేని పనివానిగాను నిన్ను నీవే కనబరచుకొనుటకు జాగ్రత్తపడు." – (2తిమోతి 2:15))

ఆదిపాపము అనే ఈ యొక్క సిద్ధాంతాన్ని నీవు సరిగా అర్థ చేసుకోగలిగి నట్లయితే, యేసుక్రీస్తు కన్యక గర్భంలో జన్మించుటను శిక్షను తప్పించుకనుటకు తన పరిశుద్ధ రక్తమును మనకొరకు చిందించుటను నీవు నిజంగా ఆస్వాదించెదవు.



గ్రంథకర్త
రిచర్డ్ యల్.ఎస్. గాన్

జులై 2010

# సెక్షన్ - 1 ---- ప్రశ్నలు - జవాబులు

## మానవుని పతనమునకు కారణమైన ఆది పాపము ఏమిటి?

**1.** *"ఇది నా రక్తము అనగా పాపక్షమాపణ నిమిత్తము అనేకుల కొరకు చిందించబడుచున్న నిబంధన రక్తము." - (మత్తయి 26:28)*

మనము రక్షించబడుటకు యేసుక్రీస్తు యొక్క పరిశుద్ధ రక్తమే ఎందుకు కావలసి వచ్చెను? ఆదాము ఆజ్ఞ అతిక్రమించుట మానవుని పతనమునకు ఏవిధంగా కారణమయినది? "ఇట్లుండగా ఒక మనుష్యుని పాపము వలన మరణము ఈలోకము లోనికి ఎలా వచ్చిందో, ఆలాగుననే మనుష్యులందరూ పాపము చేసినందున మరణము అందరికీ సంప్రాప్తమాయెను." (రోమా 5:12). ఎందువలన ప్రతి మనుష్యునికి తరము నుండి తరమునకు పాపము యొక్క ఫలితము కలుగుచున్నది? బైబిలులోని లేఖనాలు స్పష్టంగా చెప్పుచున్నవి కదా. నిర్గమ 20:5, 34:7, సంఖ్యా 14:18 మరియు ద్వితి 5:9. నన్ను ద్వేషించు వారి విషయంలో మూడు నాలుగు తరముల వరకు తండ్రుల దోషము కుమారుల మీదికి వస్తుంది. (దీని ప్రకారముగా తండ్రుల దోష ఫలితం 3,4 తరముల వరకే కలగాలి కాని తరము నుండి తరమునకు నేటికి సంప్రాప్తించుచున్న ఆ దోషం ఎలాంటిది? ఆదాము అవ్వలు చేసిన అతిక్రమము ఎలాంటిది?)

మనము ఆదాము అవ్వలు చేసిన అతిక్రమముపైన దృష్టి నిలిపినట్లయితే వారు చేసిన ఆ తప్పిదము వలన తరము నుండి తరమునకు అనగా ఇప్పటి వరకు కొనసాగుతున్నది ఏదో వుందనిపిస్తుంది.

**2.** దేవుడు తన పరిశుద్ధ రక్తాన్ని కాకుండా మరేదయినా పదార్థాన్ని ఎందుకు ఎన్నుకోలేదు?

ఆచార పూర్వకమైన సంఘ కాపరులు బోధకులు ప్రజలను ఈ విధంగా నమ్మించ ప్రయత్నిస్తున్నారు. మానవులు పతనమగుటకు గల కారణము దేవుని ఆజ్ఞ మీరటం అని. అదెలాగంటే ఆయన తినవద్దని చెప్పిన దానిని వినక తిన్నారని (లేక) పండు పంచుకున్నారని, అదికూడా అక్షరాలా ఒక చెట్టు ఫలము అని నిజంగానే మానవులు పడిపోవుటకు గల కారణం దేవుడు తినవద్దని చెప్పిన చెట్టు ఫలమే కారణమయితే మరొక చెట్టు ఫలము ద్వారా దేవుడు మన విమోచన జరుగునట్లు ఏర్పాటు చేసి వుండేవాడు.

# The core of truth

**JEHOVA'S Witnesses have produced five million copies of a religious tract which they plan to distribute illegally in Russia. The book is called *The Truth That Leads To Eternal Life*.**

**But for reasons which no one can explain, one illustration clearly shows Adam and Eve eating, not an apple—a pear.**



**Адам намеренно нарушил ясно сформулированный закон Бога**

**Once it was apple, now it is pear! When will theologians ever learn...**

ధర్మశాస్త్రము ఆ విధంగానే చెపుతున్నది. (నిర్గమ 21:23) ఎవడైనను చెరపట్టవలెనని యున్నయెడల వాడు చెరలోనికి పోవును, ఎవడైనను ఖడ్గముచేత చంపిన యెడల వాడు ఖడ్గము చేత చంపబడవలెను, ఈ విషయములో పరిశుద్ధుల ఓర్పును విశ్వాసమును కనబడును. (ప్రకటన 13:10)

దేవుడు మనుష్య జాతిని విమోచించుటకు మరొక చెట్టు ఫలమును ఏర్పరచలేదు కనుక మనుష్యులందరి మీదికి వచ్చిన శాపమునకు కారణం పండు తినడం కాదని గ్రహించాలి. నిజంగానే ఆదాము అవ్వలు దేవుని మాటను అతిక్రమించారు. అయితే అది ఒక క్రియతో కూడిన అతిక్రమము దానిని జరిగించారు. దానికి గాను యేసుక్రీస్తు యొక్క రక్తము చిందించుట తప్పనిసరిగా అవశ్యమైనట్టు తెలుస్తుంది. దీనిని బట్టి మనుష్యుల రక్తమే మనుష్యుల పతనమునకు కారణము (పాత్రగా) ఉన్నట్టు తెలుస్తుంది. అయితే ఎందుకని దేవుడు తన కుమారుని రక్తమునే చిందించాలి. వేరొక మనుష్యుని రక్తమును మానవుల పాపమునకు విమోచనగా చిందించలేదు. (హెబ్రీ 9:22, మత్తయి 26:28) రక్తమునకు రక్తమే విమోచన (రోమా 3:24,25).

**3.** రక్తములో జీవము ఉన్నది. రక్తము జీవమైయున్నది. ఆదికాండము 9:4 ప్రకారముగా లేవీకాండము 17:4, ద్వితీ 12:23, మనుష్యులు జీవము (నిత్యజీవము) కలిగియుండునట్లు నిర్ణయించబడెను కానీ మరణం సంప్రాప్తమయింది. (రోమా 5:12,14,17)

ఎందుకని? ఎలా? పరమునకు సంబంధించిన ఒక పదార్థమును రక్తములో వుంచుట ద్వారా దేవుడు ఒక శుద్ధమైన స్థితిని కలుగచేశాడు. అందువలన మానవునికి ఒక ఉన్నతమైన స్థితిని ప్రత్యేకతలను కలిగించాడు. అది చెడుట వలన మానవునిపై మరణం ఆదిపత్యం వహించటం ప్రారంభమైనది. ఏదో ఒకటి లేక రెండు మూడు పదార్థాల కలయికలు అనేది దేవుని చిత్తములోని నియమమునకు విరుద్ధము. దేవుడు సృష్టికి ఒక క్రమమైన పద్ధతిని ఏర్పరచి ఆ ప్రకారముగా భూమిపైన జీవులు తమను పోలిన జీవులను ఉత్పత్తి చేయవలెనని అనగా మొక్కలు, చేపలు, పక్షులు, జంతువులు తమనుపోలి వాటినే తయారు చేయాలి. ఈ మాట ఆదికాండము 1వ అధ్యాయములో 5సార్లు వ్రాయబడినది. ఈ ఆజ్ఞ యొక్క క్రమానికి విరుద్ధంగా ప్రవర్తించుట అనగా తమను పోలిన లక్షణాలను, గుణాలను కలిగిన వాటికి విరుద్ధమైన వాటిని కలిగించటమే అన్నమాట. ఇది దేవుని మాటను (ఆజ్ఞను) మీరటమే కదా. ఇది దేవుని దృష్టికి పాపమే. ఈ సంకరణము మరణానికి కారణము. సంకరణము జీవమును మరలా పునరుత్పత్తి చేయలేదు. జంతువులకు సంబంధించి వేరు వేరు జంతువుల మధ్య (సైన్సు) సంకరణము చేశారు. ఉదా: Mare and Donkey (చారల గుఱ్ఱం లేక గాడిద). వీటిని సంకర పరచినారు. వీటికి పుట్టిన దానిని మ్యూల్ అని పేరు పెట్టారు. మరియు సింహము, పులి మధ్య సంకరణం చేసి లైగర్ అని పేరు పెట్టారు. జీబ్రాకు, ఆడుగాడిదకు మధ్య సంకరణం చేసి జెడాంక్ ఇలా ఉత్పత్తి చేయబడిన జంతువులేవి కూడా (ఫలవంతము కాకనే అనగా జీవము లేని) దేవుడు నియమించిన విధముగా కాక ఆయన సృష్టించిన దానిని తిరస్కరిస్తూ దేవుడు నియమించిన సహజమైన క్రమమును కాక వ్యతిరేకంగా చేయుటను బట్టి మరణము (Sterility) అనేది భౌతికంగా కలుగుతుంది. దీనిని మాదిరిగా చూస్తే సంఘ శాఖల వలన (నుండి) సంఘాలు జీవములేక వున్నవి. ఎందుకంటే వారు ఆత్మీయ వ్యభిచారముగాను, వికృతమైనవిగాను వుండు శుద్ధ వాక్యమును చెరుపుచున్నారు. ఎందుకంటే మనుష్యుల మాటలు, పద్ధతులు, ఆచారాలు నడకలు ప్రవేశపెట్టుచున్నారు.

అపవిత్రమైన ఆ యొక్క పాప క్రియ (సంకరణము) ఫలితంగా ఒక తెలియని పదార్థము రక్తకణంలోనికి ప్రవేశపెట్టబడినది. అయితే ఇది దేవుని వలన ప్రవేశపెట్టబడినది

కాదు. ఇది సాతాను కుతంత్రము వలన కలిగినది. ఇది సాతాను యొక్క రక్తపు జన్యువు. (దీని వలన అపవాది ప్రభావము దుష్ప్రభావము కనబడును).

గమనిక:- ఆదాము దేవుని కుమారుడు. ఆయన తన వంటి కుమారులను కుమార్తెలను దేవుని కొరకు కలుగ చేయవలసి వున్నది. అయితే ఆవిధంగా జరుగలేదు. వారు కలుగలేదు. దీనికి కారణం అపవాది ఎత్తుగడ కారణంగా అబద్ధీకులుగా, నరహంతకులుగా వారు కలుగునట్లు చేసినది. సృష్టి మొత్తంలో మానవుడే దేవుని యొక్క ఆయన పరిశుద్ధ దూతల పోలికలో, స్వరూపములో చేయబడినవాడు. అప్పుడు నరుడు దేవుని, ఆయన దూతల పోలికలోను ఉండెను. తరువాత నరుణ్ణి జీవించు ఆత్మగా చేయదలచినప్పుడు ఆత్మ కొరకు నేల మట్టితో ఒక శరీరమును చేసెను. (ఆది 2:7) అయితే ఆదాము ఎప్పుడయితే ఆత్మ స్వరూపిగా చేయబడెనో అప్పుడే ఫలించి విస్తరించుమని ఆశీర్వదించబడినాడు. అనగా ఆదాము ఆత్మస్వరూపిగా ఉన్నప్పుడే దేవుడు ఆదాముపై ఒక అవగాహన కలిగిఉన్నట్లు చూస్తాము. పాపము లోకం లోనికి ప్రవేశించిన తరువాత ఆత్మీయ మరణం కలిగెను.

**4.** *"ఇదిగో కన్యక గర్భము ధరించి ఒక కుమారుని కనును. ఆయనకు ఇమ్మానుయేలు అను పేరు పెట్టుదురు." (యెషయా 7:14).,*

*"యేసుక్రీస్తు జనన విధమెట్లనగా ఆయన తల్లియైన మరియ, యోసేపునకు ప్రధానము చేయబడిన తరువాత వారేకము కాకమునుపు ఆమె పరిశుద్ధాత్మ వలన గర్భవతిగా వుండెను." (మత్తయి 1:18)*

యేసుక్రీస్తు మానవులందరు జన్మించిన విధముగా కాక కన్యక గర్భంలో ఎందుకు జన్మించవలసి వచ్చినది?

ఈ ప్రశ్నలకు సమాధానం నేటి క్రైస్తవులు తెలుసుకొనలేక పోతున్నారు. అనేకులు యేసుక్రీస్తు దేవుని కుమారుడు అనే ఋజువు కొరకు అని తలుస్తారు.

సత్యము గ్రహించుట కొరకు మిమ్ములను మీరు సంసిద్ధపరచుకొన్నట్లైతే అన్ని ఋజువులతో సరియైన రీతిగా ఆ కారణాన్ని తెలుసుకోగలరు.

రక్తము మానవుని పతనమునకు హేతువైవున్నది. ఆ కారణం చేతనే దేవుడు మానవుల విమోచనా ప్రణాళికలో ఆయన తన ధర్మశాస్త్రములో చెప్పబడిన రీతిగానే రక్తము ఆవశ్యకమైయున్నది. (ఆది 9:6, నిర్గమ 21:23,25, హెబ్రీ 13:12). యేసుక్రీస్తు వారు మానవులందరి వలెను జన్మించక ప్రత్యేక రీతిగా కన్యకకు జన్మించవలసి వచ్చెను.

ఎందుకనగా మానవుల రక్తము కలుషితం కాబడినది. కనుకనే అది దేవునికి అంగీకార యోగ్యము కాదు. కాబట్టి యేసుక్రీస్తు వారు కూడా మానవులందరి వలెనే జన్మించుట జరిగినట్లు అయితే ఆయన కూడా మానవులందరి వలెనే పాపము వలన రూపు దాల్చేవాడు. (కీర్తన 5:15). అలాగయినప్పుడు మానవుల విమోచనా ప్రణాళిక విఫలం అయ్యేది. అయితే విమోచనకు పరిశుద్ధరక్తమే కావలసియున్నది.

పాత నిబంధనలో దేవునికి అర్పణగా ఏలోపం లేని జంతువుల రక్తము చిందించబడేది. (లేవి 17:10-14) అందువలన యేసుక్రీస్తు వారి రక్తము ఏలోపం లేనిదిగాను, పరిశుద్ధమైనదిగాను ఉండవలసియున్నది. అప్పుడే అది మన పాప విమోచన నిమిత్తం ఉపయోగపడుతుంది. (మత్తయి 27:4, ఎఫెసి 2:13, రోమా 3:24,25, 1యోహాను 1:7)

## దేవుని తలంపులను వ్యతిరేకపరచు బోధనలు

కొన్ని సంఘశాఖలు వాటి బోధకులు ప్రమాదకరమైన రీతిగా క్రీస్తు జననమును వివరిస్తారు. ఎలాగంటే మరియ అండం దేవుని శుక్రకణం కలయిక వలన క్రీస్తు జన్మించెనని, అందువలన యేసుక్రీస్తు దేవునిగాను, మనిషిగాను ఉన్నాడని చెబుతారు. ప్రవచనం ప్రకారం స్త్రీ సంతానముగా ఉండాలని చెబుతారు కదా! అయితే భూమిపైన వంశావళుల ప్రకారముగా కూడా సరిపోవాలి కదా! యేసుక్రీస్తు ఒక దేవుడు, ఒక మానవుడుగా ఉండుటకును, దేవుని కణమునకు మరియు అండమునకు కలయిక వలన పుట్టవలెను. అప్పుడాయన పాపశరీర ఆకారంలో జన్మించాలి. పాపశరీర పోలికలతో ఉన్నాడు. కాబట్టి మన కొరకు ఆయనను పాపముగా చేసెను. (రోమా 8:3, 2కొరింథీ 5:21) అప్పుడు ఆయన పాపంగల మనుష్యునిగా ఉండవలెను. అనగా ఏదేను వనంలో మానవులు పాపం చేశారు. కాబట్టి మరియ అండము కనుక యేసుక్రీస్తు శరీర నిర్మాణంలో పాలు పొందినట్లయితే నిజంగానే యేసుక్రీస్తులో పాపము యొక్క గుణ లక్షణాలు ఉండేవి.

కానీ అలా జరుగలేదన్నది నిజం. యేసుక్రీస్తు మానవ శరీరముగా ఆయనే స్వయంగా తయారు చేసుకొనెను. దేవుడు పురుషకణాన్ని, స్త్రీ అండ కణాన్ని చేసి కన్య మరియ గర్భమునందు ఫలించబడిన బీజముగా వుంచెను. మరియ దేవుని ఆశీర్వాదం పొందినదాయెను. లోక రక్షకుని ప్రపంచమునకు తేవడానికి తల్లిగా నియమించబడినది. మరియ ఒక తల్లి వలె మోసింది. పాలిచ్చి పరిశుద్ధుని పెంచింది. SEED OF WOMEN అనగా ఆది 3:15 గానీ యెషయా 7:14 బట్టిగానీ దేవుని వలన కలుగుట అని అర్థం.

అంతేగాని మనుష్యుల వలన కాదని అర్థం (లూకా 1:31-35)

యేసుక్రీస్తు యొక్క శరీర నిర్మాణానికి మరియ అండము పాలుపొంద (పాత్ర) లేదు. ఆయన మరియ గర్భంలో ఉన్నపుడు కూడా మరియ రక్తం కాని మరి ఏది ఉపయోగించబడలేదు. (బిడ్డ తల్లి గర్భంలో ఉన్నప్పుడు రక్తప్రసరణకు ఒక ప్రణాళిక ఉంటుంది. తల్లి యొక్క రక్తము బిడ్డ యొక్క రక్తంలో కలియదు).

ఈ విధంగా చూసినపుడు మానవుల జననమును గురించిన విషయంలో దేవునికే అధికారం కలదని దానిని ఒక ఉద్దేశ్యముగా నెరవేర్చాలని యేసుక్రీస్తును కన్యక గర్భము ద్వారా జన్మింప చేసెను. ఎందుకంటే మానవజాతి విమోచన జరగాలంటే ఆయన రక్తం పరిశుద్ధంగా పాపరహితంగా ఉండాలి. చెప్పాలంటే ఈయన శరీరం (క్రీస్తు శరీరం) సంపూర్ణంగా ఒక నూతన సృష్టిగా ఉంది. యెహెజ్కేలు 36:26-27 ప్రవచనాను సారంగా పశ్చాత్తాపపడిన వారికోసం నూతన హృదయం, నూతన ఆత్మను కలుగచేస్తానని చెప్పబడెను. దేవుని యొక్క ఉత్తమ సంకల్పం యేసుక్రీస్తే అయివున్నాడు.

దేవుని యొక్క సంకల్పము నెరవేర్చవలసిన ప్రణాళిక ప్రకారం ఆయన తన ప్రవక్తలలో ముందుగానే ప్రవచింప చేసెను. ఎందుకంటే తమను విమోచించే వారిని గుర్తించాలని యేసుక్రీస్తు వారియొక్క వంశావళిని రాయించుటకు గల ఉద్దేశం ఇదే.

**5.** మానవుల పతనంలో రక్తం ప్రాముఖ్యత ఎంతో ఉంది. అంటే దాని ప్రవేశము స్త్రీమానము ద్వారా అనగా కలయిక ద్వారానే జరిగియుండాలి. అలాకానట్లయితే వారియొక్క జననావయములను ఎందుకు దాచ ప్రయత్నించారు. అంజూరపు ఆకులతో కచ్చడము ఎందుకు చేసుకొన్నారు. (అది 3:7) మరియు స్త్రీయొక్క జననావయములను ఎందుకు శపించాలి? ప్రసవవేదన ఎందుకని అధికం చేసెను? (ఆది 3:16).

Some cartoonists seem to know that sex was involved in the Original Sin.



"I think we ought to get married first"

అనేకులు విశ్వసించుచున్నదేమిటంటే నిజంగానే ఒక ఫలం తినుటచేత (అది ఆపిల్, పీచ కావచ్చు) పాపము లోకంలో ప్రవేశించునా? అదే నిజమైతే పండు తినుటచేత పాపమునకు కారణమయిన నోటిని శపించాలి. కానీ జననాంగములను ఎందుటేత శపించవలసియున్నది. దీనిని బట్టి అవ్వ ఆదాముల

పాపమునకు కారణం నోరు కాదు కానీ జననాంగములే అని గ్రహించాలి. కనుకనే దోషమును కనబడకుండా ఆ భాగమునే దాచ ప్రయత్నించిరి. అందుకాయన నీవు దిగంబరివని నీకు తెలిపినవాడెవ్వడు? నీవు తినకూడదని నేను నీకాజ్ఞాపించిన వృక్షపలములు తింటివా? (ఆది 3:11). నేటి సంఘశాఖలు తమ సహవాసులకు ఆదాము అవ్వలు తినవద్దని చెప్పిన ఫలములు తిన్నారని చెబుతారు. అవి నిజముగా ఫలాలే అని చెబుతారు. అయితే ఫలాలు తిన్నంత మాత్రాన దేవుడు స్త్రీ గర్భాన్ని శపించునా?

మరి పురుషుని యొక్క జననాంగమును ఎందుకు శపించలేదు? ఎందుకంటే "ఆదాము మోసగింపబడలేదు కాని అవ్వ మోసగింపబడెను. (1తిమోతి 2:14) అయితే ఆదాము నిమిత్తము భూమి శపించబడెను. అప్పటి నుండి మానవులు తమ ఆహారము నిమిత్తం భూమిని దున్నుతూ కఠినంగా శ్రమించవలసి వచ్చినది". ప్రయాసముతో నీవు బ్రతుకు దినములన్నియు దానిపంట తిందువు. అది ముండ్ల తుప్పలను, గచ్చ పొదలను నీకు మొలిపించును. పొలములోని పంట తిందువు. (ఆది 3:17-19)

**6.** ఆదికాండము 3:15 నందు దేవుడు సర్పమును ఇలా శపించెను.

*"మరియు నీకును, స్త్రీకిని, నీ సంతానమునకును, ఆమె సంతానమునకును వైరము కలుగచేసెదను. అది నిన్ను తల మీద కొట్టును. నీవు దానిని మడిమెమీద కొట్టుదువు అని చెప్పెను."*



దీని భావమును విశ్వాసులు అనేకులు ఇలా అనుకుంటున్నారు. "నీ సంతానము" "స్త్రీ సంతానము" అను మాటలకు యేసుక్రీస్తు వారు కన్య మరియ యందు జన్మించుట, సాతాను యొక్క తలను చితుక గొట్టుట అని అంటారు. రెండు భాగములుగా వున్న ఈ యొక్క ప్రవచనం యొక్క మొదటి సగం గ్రహించినట్లు అనిపిస్తుంది. కానీ దాని అర్థం గ్రహించలేకపోతున్నారు. అది "సర్పమునకు అవ్వకు మధ్య అలాగే సర్పసంతానమునకు, అవ్వ సంతానమునకు మధ్య వైరము కలుగజేసెను.'' స్వభావములలోను, శారీరకంగా కూడా ఇది కలిగెను. నీ సంతానము అనుమాట క్రైస్తవులనేకులను తికమక పెట్టుచున్నది. నీ సంతానము అంటే సర్పము యొక్క సంతానము. అంటే సర్పము వలన కలిగే సంతానము అని అర్థము. (సర్పసంతానము) మరియు అవ్వ యొక్క సంతానము కూడా వుంటుంది. నీ సంతానము అనగా హేబేలు వంటివారు, ఇలాగే సర్పమునకు తన సంతానము ఉంది. దేవుని గురించిన విషయముల యందును విశ్వాసముంచు విషయమందును శత్రుత్వము కలిగియుండుట. (1వ వివరణ చదవండి)

**7.** మనుష్యుని వంశావళిని పరిశీలించినపుడు అది అతని యొక్క తండ్రిని సూచిస్తుంది. ఎందుకంటే ఎవరి రక్త సంబంధము యొక్క పురుష బీజకణము నుండి కలిగెనో వారిని సూచిస్తుంది. అయితే ఆదికాండము 3:20 నందు అవ్వ జీవము గల ప్రతిదానికి తల్లి అని చెప్పబడినట్లుగానే ఆదామును జీవముగల ప్రతిదానికి తండ్రి అని చెప్పబడాలి కదా! ఎందుకని అలా పిలువబడలేదు? దీనిని బట్టి అయినా కయీను ఆదాము వలన కాక అవ్వకు సర్పము వలన కలిగెనని గ్రహించాలి. ఆదాము తన మొదటి కుమారునికి పెట్టిన పేరు చూడండి. "కయీను" అనగా సంపాదించుకున్న వాడని అర్థం. ఎందుకంటే కయీను ఆదాము యొక్క స్వాస్థ్యము కాదు కానీ లభ్యమైన వాడుగా మాత్రముండెను. ఆదికాండము 4:1. ఆదాము అవ్వల మధ్య ఒకే ఒక్కసారి కలయిక సంభవించెను. కాని ఇద్దరు బిడ్డలు జన్మించారు. అయితే ఇద్దరు కవలలు కాదని గుర్తించండి. కవలలు జన్మించిన ప్రతిసారి ఖచ్చితంగా లేఖనాలు స్పష్టంగా వ్రాయబడినవి. (ఆది 25:24, 38:27) సందేహము లేకుండా ఆదాము కయీను కుమరుడు కాదా? అతను సర్పము యొక్క సంతానమయి ఉన్నాడు.

**8.** కయీను కనుక దేవుని కుమారుడయిన ఆదాముయొక్క కుమారుడే అయితే హేబేలును ఎలా చంపగలిగెను? (ఆది 4:8) దేవుని యొక్క గుణగణాలు నీతియుక్తమై ఉండగా ఆ సమయములో దేవుని యొక్క నీతి కయీనులోనికి వచ్చేసరికి అక్రమమైనదిగా మారి హత్య చేయునట్లును, జీవమును నశింపచేయునట్లును మారిందా? (లూకా 9:56, ఆది 18:23,28, 1యోహాను 3:15,16 చదవండి) జీవము గల ప్రతిది కూడా తమను పోలిన వాటిని ఉత్పత్తి చేయాలనే దేవుని నియమం జ్ఞాపకం చేసుకొనండి. (ఆది 1:11,12,21,24, 25,25).




కయీనులోని నరహంతకుని లక్షణము దేవుని వలన కలుగలేదు. అయితే ఎవరి నుండి కయీనుకు సంక్రమించినదో 1 యోహాను 3:12 చదవండి. కయీను దుష్టుని సంబంధి కనుకనే తన తమ్ముని చంపెను.

అయితే ఆ దుష్టుడు ఎవరు? నరహత్యాగుణముగల వాడెవరు? అపవాది "ఆదినుండి వాడు నరహంతకుడై సత్యమందు నిలిచిన వాడు కాదు" ఆయనే సత్యము ద్వారా తన దుష్టత్వమును, నరహంతక క్రియలను కయీనుకు కలుగజేసెను.

సర్పము వలన కలిగిన కయీను దుష్టుడైయున్నాడు. 1యోహాను 3:12. అయితే ఆదాము దుష్టుడు కాదు. ఆదాము దేవుని కుమారుడై యున్నాడు. సాతాను యొక్క దుష్ట క్రియలు, అబద్ధము, కోపము, నరహత్య, అసూయ, వ్యభిచారము మొదలగు లక్షణాలను తన వలన కలిగే సంతానమునకు బయలు పరచెను.

**9.** కయీను చెప్పిన అబద్ధమును గమనించండి:-

నేనెరుగను. (ఆది 4:9), అబద్ధము చెప్పు ఈ లక్షణం కయీనులో ఎక్కడిది? యోహాను 8:44లో దీనికి సమాధానం "సాతాను అబద్ధమునకు జనకుడు".

మరియు కయీనులోనికి హింసాప్రవృత్తి ఎలా వచ్చెను? మరియు దేవునికే సమాధానము చెప్పు (ప్రశ్నించు) వానిగా ఉన్నాడు.

ఈ రెండు లక్షణాలనే కాక పశ్చాత్తాపము లేనట్టి మనస్సును, నరహత్య చేయు లక్షణం దేవునికి లోబడని స్వభావం గలవానిగా ఉండెను.

**10.** మొదట జన్మించిన జేష్టునికే జేష్టత్వపు హక్కు ఉంటుంది. (ఆది 43:33, 48:8-19):-

మొదట జన్మించినప్పటికీ (ఆది 4:1) కయీను పేరు ఆదాము యొక్క వంశావళిలో ఎందుకు చెప్పబడలేదు. (ఆది 5) యేసుక్రీస్తు యొక్క వంశావళిలో కూడా ఎందుకు వ్రాయబడలేదు? (లూకా 3:23-28) ఏశావు యాకోబుకు ముందుగా జన్మించినా ఎందుకు యేసుక్రీస్తు వారి వంశావళిలో రాయలేదంటే ఏశావు తన జేష్టత్వమును అమ్ముకొనెను. ఆది 25:29-34. హేబేలు పేరు వ్రాయబడకపోవటానికి కారణం అతను చంపబడుట వలన అతని వంశావళి ఆపివేయబడినది. అతనికి బదులుగా షేతు ఆదాము వంశావళిని కొనసాగించువానిగా ఉండెను.

యూదా పత్రిక 14 వచనంలో హానోకు ఆదాము తరువాత 7వ వానిగా పేర్కొనబడ్డాడు. కయీను ఆదాము వలన కలిగినవాడే అయితే హానోకు 7వ వానిగా ఎంచబడడు. 8వ వానిగా లెక్కించబడతాడు.

ఎలాగున్నను ఆదాము కుమారునిగా కయీను పేర్కొనబడెను. పైన పేర్కొన్న కారణాలను పరిశీలించినపుడు దేవుని మాట అతిక్రమించటమే కాక మానవుల పతనానికి కారణమైన శరీర కలయిక ద్వారా సర్పము తన సంతానమును ఏర్పరచుకొనుటలో రక్తము యొక్క పాత్ర కూడా కారణంగా ఉంది.


1. ఆదాము
   ? కయీను
2. షేతు
3. ఎనోషు
4. కయినాను
5. మహలలేలు
6. యెరెదు
7. హనోకు
8. మెతుషెల
9. లెమెకు
10. నోవహు

కయీను ఆదాము యొక్క సంతానము కాదు. ఆది 3:15, 1యోహాను 3:12 లను చూడగా సర్పము యొక్క సంతానమే. కయీను సర్వశక్తి సంపన్నుడైన దేవుని వలన కాక సాతాను వలన నాటబడిన ఒక అక్రమ సంతానము.

ఏదేను తోటలోనే ఈ లైంగిక కలయిక ప్రథమంగా ప్రారంభమైనట్లు చూడగలరు. అప్పటినుండి వ్యభిచారం సర్వత్రా విస్తరించినది. సాతాను ఒక చెడుపుచేయువానిగా (విపరీత ప్రవర్తన)గా ఉన్నందున తన నుండి మూడు భయంకరమైన చెడులను భూమిపైన ప్రవేశపెట్టెను. అవేవనగా "లైంగిక భ్రష్టత్వము, అబద్ధములు, నరహత్యలు", ఇవన్నీ కూడా ఏదేను తోటలో రూపు దాల్చుట జరిగినది. ఇది మొదలుకొని ప్రతి తరంలోను విపరీత క్రియలు మరింతగా విస్తరింపసాగెను.

**11.** ఒకవేళ మంచి చెడుల జ్ఞానము నిచ్చు చెట్టు అక్షరాలా చెట్టే అయితే, మొదట జంట అయినవారు దీనిని తినుట వలన పాపములో పడినారు. ఆలాగే జీవవృక్ష ఫలమునిచ్చునది కూడా నిజముగా ఒక చెట్టే గనుక అయితే నేడు అవి ఎక్కడ ఉన్నాయి (లేఖనాలలో ఎక్కడా దేవుడు వీటిని నాశనం చేసినట్లుగాలేదు గనుక నేడు అవి ఉండాలి కదా) అక్షరాలా అవి చెట్లే గనుక అయితే అవి భూమి మీద ఏదేను తోట సమీప ప్రాంతములలో ఎక్కడో ఒక చోట ఉండి ఉండాలి కదా! (ఆది 2:10-14) గనుక మానవులు నిత్యజీవం పొందుటకు గాను ఆ చెట్టు యొక్క ఫలములు తినవలసియున్నది. అవునా! అలా అయితే (ఎ) నిత్య జీవము నిచ్చు ఫల వృక్షము ఎక్కడ ఉన్నది? (బి) చెట్టు ఫలము ద్వారా నిత్య జీవము రావలసియుండగా యేసుక్రీస్తు వారు తన రక్తం చిందించి మనకు నిత్య జీవం ఎందుకు ఇచ్చారు?

*గమనిక:-* ఐగుప్తీయుల భావన ప్రకారం ఫిగ్‌ట్రిని జీవమునిచ్చు వృక్షంగా భావిస్తారు.



™ **without shedding of blood is no remission**

**So Christ was once offered to bear the sins of many; and unto them that look for him shall he appear the second time without sin unto salvation."**

**Hebrews 9:22b, 28**

## సర్పసంతానము మరియు ఆదాము సంతానము

## THE SEED OF SERPENT; AND THE SEED OF ADAM

ఆదాము మరియు సర్పముల యొక్క వంశావళిని (రక్త సంబంధమును) గనుక పరిశీలన చేసినపుడు వారి మధ్య అనేక బేధములు కనుగొనగలము.

**1.** ఆదికాండము 4:2 కయీను భూమిని సేద్యము చేయువాడు అని వ్రాయబడినది. కయీను అతని తండ్రి సర్పము వంటి వాడుగా ఉన్నాడు. ఎలాగంటే సర్పము ఆదాము సేవకునిగా ఉండి భూమిని దున్నువాడు కాబట్టి (ఆది 2:5) ఆదాము తన సేవకుడైన సర్పము చేత భూమిని నిండించి దానిపైన గల ప్రతి ప్రాణిని ఏలునట్లు దేవుడు అధికారము ఇచ్చియున్నాడు. అయితే నరులు పాపము చేసిన తరువాత అప్పటి వరకు తనకు సేవకునిగా ఉన్న సర్పము దేవుని తీర్పు వలన పాముగా మారుట వలన ఆదాము తనంతట తానే భూమిని సేద్యపరచవలసి వచ్చినది. (ఆది 3:23) (అపెండిక్స్ 2 చూడుము)

లేఖనాలను పరిశీలించినపుడు సర్పమును గురించిన స్పష్టమైన చిత్రం మనకు లభించదు. ఇది మానవుల ఊహలకు అందనిదిగా ఉంది. (1కొరింథీ 1:19, లూకా 1:21) ఈ వచనాలను పరీక్ష చేసినపుడు ఈ సర్పము భూజంతువులన్నిటి కంటే తెలివైనది యుక్తిగల ఒక ఖచ్చితమైన రూపంలేనిదిగా ఉంది. సృష్టి చేయబడిన జంతువులన్నిటిలో ఆదాము అవ్వలతో మాట్లాడునట్లు సృష్టించబడినది. (ఆది 3:1) సర్పము నరుల పోలికలున్న జీవిగా ఉంది. అయితే సర్పము ఆదాము వలె దేవుని స్వరూపము పోలికలు గల దేవుని కుమారునిగా చేయబడలేదు. (ఆది 1:26) సర్పము ఆదాము యొక్క ఆజ్ఞకు లోబడవలసి ఉంది. దేవుని కుమారునిగా ఆదాము అటువంటి అధికారము కలిగియున్నాడు. సర్పము ఆదాము యొక్క సేవకుని



వంటివాడు. (సర్పము ఆది మానవుని వంటి రూపము కలిగియుండ వచ్చును. (అయితే ఆదాము, ఆదాము సంతానము సుమారు 6,000 సంవత్సరాల నుండే ప్రారంభం.)

కయీను తన తండ్రివలె అనగా సర్పము వలే భూమిని సేద్య పరచువాడుగా ఉన్నాడు. అయితే హేబేలు గొఱ్ఱెల కాపరిగా ఉన్నాడు. (ఆది 4:2) తన తండ్రియైన ఆదాము తాను జంతువులతో మచ్చిక కలిగియున్నట్లుగా ఆదామునకు దేవుని ద్వారా అధికారము కలిగెను .

**2)** హేబేలు దేవుని కుమారుడైన ఆదాము కుమారుడుగా ఉండుట వలన దేవుని సత్యము యొక్క ప్రత్యక్షత అనగా ఏది పాపమో ఎరిగి ఉండెను. ఆ విధమైన ప్రత్యక్షతే దేవునికి ఏ విధమైన అర్పణ ఇష్టమో గ్రహించి దానిని చేయగలిగెను. (ఆది 4:4). అతను ఏదేను తోటలో ఏమి జరిగిందో తెలిసిన వాడుగా ఉన్నాడు. ఆ పాపమునందు రక్తము యొక్క పాత్ర ఉందని రక్తం ప్రోక్షించడం అవశ్యమని గ్రహించాడు. (దేవుడు ఆదాము అవ్వలకు చర్మపు చొక్కాలను ఇచ్చుటకుగాను కనీసం 2 జంతువులను బలిగా ఇచ్చెను.) (ఆది 3:21)

కయీను సర్పము యొక్క కుమారునిగా ఉండుట వలన హేబేలు కలిగియున్న ప్రత్యక్షతను మాత్రం కలిగియుండలేదు. అందువలన ఆకులు, పండ్లు, పూలు, భూమి నుండి పండిన వాటిని అర్పణగా తెచ్చెను. (అది 4:3) బహు దేవతారాధకులను పరిశీలించినపుడు వారు కయీను మార్గంలో నడుచుచు కయీను క్రమానికి చెందివవారు.

**3.** కయీను అతని తండ్రి లక్షణాలను కలిగియున్నాడు. అవేమిటంటే నరహంతకుడు, అబద్ధములు, ఆవేశపరత్వం (ఆది 4:3, యోహాను 8:44). ఇవన్నీ కూడా సాతాను నుండి సంక్రమించినవి. కయీను యొక్క వంశావళిని పరిశీలించినపుడు వారు ఎటువంటి వారో, వారు ఎలా జీవించివారో తెలుస్తుంది. (ఆది 4:16-24)

**4.** కయీను తరువాత 3వ తరమువాడైన లెమేకు ఇద్దరు స్త్రీలను వివాహము చేసుకొని బహు భార్యత్వములో ఉండెను (ఆది 4:19). ఇలాగు చేయుటకు లెమెకు ఎవరినుండి దీనిని గ్రహించెను. (వివాహమునకు సంబంధించిన ప్రవచనంగా ఉన్న (ఆది 2:23,24 ఆదాము ద్వారా దేవుడు పలికించిన దానిని చదవండి). ఇదేవిధంగా తన మూడవ తరపు పితరుడైన కయీను వలెనే లెమెకు కూడా నరహంతకునిగా ఉన్నాడు. (ఆది 4:23)

కయీను సంతతి ప్రజలు గొప్పవారుగా ఉన్నారు. లోక సంబంధమైన విషయాలలో జ్ఞానవంతులుగా ఉన్నారు. క్రొత్త వాటిని కనుగొనుటలోను, గొప్ప పట్టణములు కట్టువారిగాను, గొప్ప వ్యాపారవేత్తలుగా ఉన్నారు. (ఆది 4:17-22)

**5.** సేతునకు ఏనోషు పుట్టినప్పటినుండి జనులు "యెహోవా పేరిట దేవుని ప్రార్థించుట ప్రారంభించిరి. (ఆది 4:26). ఈ యొక్క ప్రవచనాన్ని వేదాంత వేత్తలు తప్పుగా వర్ణించుచున్నారు కాని పురాతన యూదుల చరిత్రల ప్రకారంగా రాళ్ళను నిలిపి విగ్రహాల వలె ప్రభువు అనే పేరుతో ఆరాధన జరిపినట్లుగా చూస్తారు. దానిని బట్టి కయీను ప్రజలు అసంపూర్తియైన రీతిగా దేవునిని గురించిన జ్ఞానముతో వారు దీనిని చేసినట్లు చూస్తాము. ఇలాగు తెలిసీ తెలియని జ్ఞానముతో దేవుని పరిశుద్ధనామమును విగ్రహాలకు జతపరచి అపవిత్రపరచుట ప్రారంభమయినది.

**6.** ఆదికాండమునందు ఆదాము నుండి నోవాహు వరకు వ్రాయబడియున్నది. వారు సాధారణ ప్రజలుగా ఉన్నారు. వీరు యెహోవా యొక్క నిజమైన ఆత్మతో నిజమైన ఆరాధనను కొనసాగించుచున్నారు. చరిత్ర పరిశీలించినపుడు వీరంతా ప్రధానంగా గొఱ్ఱెల కాపరులుగా ఉన్నారు. వీరి సంతానమును పరిశీలించినపుడు మన కెక్కడా కూడా సాతాను పనులు చేసేవారుగాని సాతాను సంబంధులుగాని కనబడరు. దీనివలన దేవుని కుమారుడైన ఆదాము వలన కలిగిన సంతానముగా వీరు ఉన్నారు. (అయితే జన్మవలన కలిగిన జ్యేష్ఠత్వము అధికారమును బట్టి మొదట వారి పేర్లు మాత్రం ఇక్కడ ఉదహరించారు. (అనుబంధం 3 చూడండి). అనేక వివాహాలు వ్యభిచారం, నరహత్యలు, అబద్ధములు, మొదలైన శరీరక సంబంధ క్రియలను వీరెవరు కలిగియుండలేదు. పాపము ఒక్క ఆదాము పైననే తన ప్రభావాన్ని చూపినది. ఆదాము సంతానమునకు ఒక్క మరణము మాత్రమే సంక్రమించినది కానీ మరేవిధమైన సాతాను సంబంధ క్రియలను కలిగియుండలేదు.




ప్రశ్నలు:- 1) కయీను, అతని సంతతి వారు కలిగియున్న అపవాది క్రియలను చేయు పనులను బట్టి మనం ఏమిగ్రహిస్తాము

2) కయీను సంతతి వారు సేతు సంతతి వరి కంటే భిన్నమైన ప్రవృత్తులను కలిగియుండుటకు గల కారణం ఏమిటి?

3) అందరు ఒకే విత్తనం నుండి కలిగియుండుట సాధ్యమేనా (అందరు ఆదాము వలన కలిగియుండుట సాధ్యమేనా?)

## THE INTER MARRIAGE OF THE TWO PEOPLE

జలప్రళయమునకు ముందు జలప్రళయం తరువాత కూడా ఉన్నత దేహులు అనబడినవారు ఉన్నట్లుగా ఆది 6:4లో చెప్పబడినది (అనుబంధం 4 చూడుము) వీరు శరీరపరంగాను లోకసంబంధమైన జ్ఞానం విషయంలోను గొప్పవారుగా ఉన్నారు. వీరి జననం ఈ విధంగా ఉంది. దేవుని కుమారులు (సేతు సంతతి) నరుల కుమార్తెలు (కయీను సంతతి) కలయిక వలన జరిగిన జన్యుపరివర్తన వైరుధ్యం వలన భూమిపైన ఉన్నత దేహాలు జన్మించుటకు కారణము.




ఆది 5వ అధ్యాయం నందు నోవాహు వరకు ఆదాము యొక్క సంతతి ప్రథమ (జ్యేష్ట) సంతానమును గురించి వ్రాయబడియున్నది. నోవాహును గురించి కాక మిగిలిన వారి భార్యలు ఒకే రక్త సంబంధులుగా (సేతు) ఉన్నారు. అయితే వీరికి కలిగిన కుమారులుగాని, కుమార్తెలుగాని పాపమునకు లోబడని దేవుని కుమారులు కుమార్తెలుగా ఉన్నారు.

లేఖనాలు చూడగా దేవుని కుమారులు (సేతు సంతతి కుమారులు), నరులు కుమార్తెలతో (కయీను సంతతి కుమార్తెలతో) పోయిరి. ఎందుకనగా వారు అందమైన వారు ఉన్నారు. (ఆది 6:2) బహుగా సేతు కుమార్తెలు కయీను పురుషులతో వివాహము చేసుకొని ఉండవచ్చు. ఎందుకంటే వారు పొడవైన వారు ధైర్యవంతులుగా ఉన్నారు. వీరు అన్యజాతి వారితో పోవుటయేగాక కనానీయులవలె తప్పయిన రీతిలో జీవించుటకు ఇష్టపడిరి తమను తాము పాడు చేసుకొనిరి.

## THE FLOOD జలప్రళయం

ఈ రెండు వంశావళుల సంతతి వారి మధ్య జరిగిన అంతర వివాహాలు వారి అసభ్య జీవనం ఆదికాండము 6వ అధ్యాయలో వ్రాయబడినట్లుగా దేవుడు భూమిని తీర్పుతీర్చునంతగా ఉండెను. ఈ జలప్రళయం నోవాహు కాలమందు సంభవించెను. అయితే జలప్రళయం ఏర్పడే సరికి సేతు సంతతిలో జన్మించిన జ్యేష్ట సంతానమంతాకుడా దేవుని తీర్పులోనికి రాకుండా వారు ఈ లోకం నుండి వెళ్లిపోవుట జరిగెను.

జలప్రళయానికి ముందుగానే ఆయన సృష్టి చేసిన ప్రథమ ఫలముగా ఆయన యందు సంపూర్ణ విశ్వాసముంచిన మొదటి సంఘముగా (జ్యేష్టుల సంఘముగా) వున్న వీరు కొనిపోబడినారు (ఇది శ్రమలకు ముందుగా సంఘము ఎత్తబడటాన్ని సూచిస్తుంది) దేవుని కుమారులందరిలోను (సేతు సంతతి వారిలో) నోవాహు ఒక్కడే నీతిమంతునిగా దేవునితో నడచిన వానిగా దేవుని కృపనుపొంది తన కుటుంబముతో జలప్రళయంను దాటెను. (మొదటి సంతానముగానే వున్న నోవాహు జలప్రళయం గుండా ఎందుకు వెళ్ళవలసి వచ్చెనో క్రింది వివరణ ద్వారా తెలుసుకుందాం)

## సర్పసంతానము భీజము జలప్రళయాన్ని అధిగమించెనా?
## Did the serpent sead - Over come's The Flood

ఓడలో ఎనిమిది ఆత్మలున్నాయి. వారు నోవాహు (స్వచ్ఛమైన సేతు వంశపు) మరియు నోవాహు భార్య, మరియు షేము, హాము, యాపేతు మరియు వారి భార్యలు అయితే ఓడలో కయీను సంతతి వారు ఎవరయినా ఉన్నారా? సర్పము యొక్క సంతానమునకు చెందిన వారెవరయినా జలప్రళయము నుండి బయట పడ్డారా! అయితే ఎలాగ సర్పసంతాన బీజం తప్పించబడినది, ఎవరి ద్వారా అది జరిగినది?

నోవాహు స్వచ్ఛమైన సేతు సంతతి వాడైయున్నాడు గనుక మిగిలిన 7గురిలో నుండి వారిని గుర్తించాలి. అయితే స్వచ్ఛమైన సేతు సంతతి వారిగా ఉన్న వీరిని కయీను సంతతి జీవితం జీవించాలి. ఒకవేళ వారెవరిలోనూ సాతాను యొక్క సర్ప బీజమును తమలో కలిగియుండాలి. ఎందుకంటే ఆది 9:19 భూమిపైన జన్మించే వారెవరయిన సరే తప్పకుండా నోవాహు కుమారులు. షేము, హాము, యాపేతు అను ముగ్గురి ద్వారా కలిగి యుండవలసినయున్నది. వారు తప్ప నోవాహు మరియు అతని భార్య వలన సంతానం కలుగలేదు.

ఆదికాండము 9:20-24 వ్రాయబడిన దానిని బట్టి వావివరుస లేని వారు వ్యభిచరించినట్లు గ్రహిస్తాము. (నోవహు భార్యతో) నోవాహు త్రాగి మత్తుగా పడివున్నపుడు ఇది జరిగెను. హాము నోవాహు భార్య మధ్య అపవిత్రమైన కలయిక జరిగింది. అపరాధం చేసినట్లు గ్రహించాలి.

*గమనిక:* 'un covered' 'nakedness of his father' అను అర్థములు సరిగా గ్రహించుటకు గాను లేవీకాండము 18 మరియు 20 అధ్యాయములు ఆనైతిక కార్యములు వారికి అపరాధ శిక్షలు గురించి వ్రాయబడినది. లేవీకాండ ప్రకారము 18:8 మరియు

20:11 తన తండ్రి భార్యతో శయనించినవాడు. తన తండ్రి ఆచ్చరన (వస్త్రము) తీసెను. మరియు ద్వితియో 22:30 మరియు 1కొరింథీ 5:1 చదవండి (అనుబంధం 6)

వీరిరువురు కూడా చెడు ఆత్మను కలిగియున్నారు. ఈలాగున సాతాను సర్పము వలన జరిగించిన కార్యములాగా మాత్రమే తన ఉనికిని బయల్పరచుకొనెను. కావున నోవాహు భార్య ఒక కనానీయురాలు లేక మిశ్రమ సంకరజాతి స్త్రీ అయివుండాలి. (యూదా రచనలలో నోవాహు భార్య ఒక కనానీయురాలని తెలుపుచున్నది). ఆమె హాముకు తల్లియై ఉండగా ఆమెలో నుండి సర్పపు బీజములు హాములోనికి ప్రవేశించినవి అని గ్రహించగలము.

అయితే హాము స్వతహా తాను సర్ప సంతానముగా లేదు ఒక కనానీయుడు కాదు కానీ ఒక సగము సేతీయునిగా ఉండెను (Half Bread selhite). ఇలాగే షేము,యాపేతు కూడా సర్పపు అంశమును కలిగియున్నారు.

నీతిమంతుడైన నోవాహు (సేతు సంతతి) మరియు కనానీయురాలైన అతని భార్య వారికి కలిగిన మిశ్రమ రక్తముగల వారైన ముగ్గురు కుమారులున్నారు. వారికి గల భార్యలు కూడా మిశ్రమ జాతి సంతతిగా వారు విస్తరించిరి. వీరి ద్వారా హింస, దుర్మార్గత, అపవిత్రత అధికంగా ప్రబలియుండెను. (ఆది 6:1-13) గమనించితే కనాను స్త్రీలు నరుల కుమార్తెలు (నేటి యెజబేలుల వలె అసభ్య వ్యభిచారము) జరిగించువారుగా వుండిరి. ఇలాంటి స్థితిలో దేవుని కుమారులు జలప్రళయమునకు నడిపించబడ్డారు.

*గమనిక:-* క్రైస్తవులలో అనేకులు నోవాహు కూడా మిశ్రమ జాతి వాడని అనుకొంటారు. ఎందుకంటే జలప్రళయం తరువాత నోవాహు మధ్యపానము చేయుట చేత కానీ నోవాహు స్వచ్ఛమైన సేతీయుడైయున్నాడు. ఏలయనగా మధ్యము త్రాగుట దుష్ట స్వభావముగాని, వారసత్వపు లక్షణం కానేకాదు. మధ్యము త్రాగుట పాతనిబంధన కాలమున పాపముగా లేదు కానీ ఒక శాపమును తెచ్చునదిగా ఉన్నది. (యెషయా 5:22-23, సామె 23:19-21) కొత్త నిబంధన కాలమునందు పౌలుగారు మధ్యపాన ఆసక్తిగల వారిని హెచ్చరిస్తూ త్రాగుబోతులు దేవుని రాజ్యమునకు వారసులు కాలేరని చెప్పెను. ఎందుకంటే దేవుని పరిశుద్ధాత్మకు మన శరీరము ఆలయమని చెప్పెను. అధిక మధ్యం మనం త్రాగినపుడు మన జ్ఞానేంద్రియములను నిస్తేజపరచుటయే కాక శరీర కణములను క్రమ క్రమంగా నాశనం చేస్తుంది (ఎఫెసీ 5:18, 1తిమోతి 3:3,8, గలతి 5:16-26, 1కొరింథీ 6:9-20)

నోవాహు అధికముగా మధ్యము సేవించుట అను తప్పును తన కాలమందున్న ప్రజలు దాని తరువాత ప్రభావం వలన కలిగి ఉండవచ్చు. ద్రాక్ష తోటలు నాటుట మధ్యము తయారు చేయుట అనునది ఆలాగు గ్రహించినవే (ఎందుకంటే ఆదాము సంతతి వారు

సాధారణ ప్రజలు కాపరులుగానే ఉన్నారు. అయితే సర్ప సంతతి వారు మాత్రం భూమిని సేధ్యపరచు వారును అనేకములైన నూతన వాటిని కనుగొనుట వంటి మనస్సు కలిగియుండిరి.)

ఒకవేళ నోవాహు గనుక మిశ్రమ సంతతి వాడు అయితే ఆమె తల్లి ఒక కనానీయురాలైన (లేక) మిశ్రమ సంతతి స్త్రీ అయినా అయివుండాలి. అప్పుడు వంశావళిలో నోవాహు తండ్రి అయిన లెమెకుతో ముగియాలి.

(ఆది 5వ అధ్యాయం చదవండి) కానీ నోవాహు అతని ముగ్గురు కుమారులతో కూడా వ్రాయబడినది. నోవాహుకు యాపేతు మొదట జన్మించినా అతని పేరు చివరగా పేర్కొనబడినది. యాపేతు పేరు ఎలా చివరగా వ్రాయబడెనో అలాగే చివరి వాడుగా వ్రాయబడిన నోవాహు నీతిమంతునిగా ఉండెను. (అనుబంధం చూడండి) (కయీను వంశావళిని పరిశీలించినపుడు ఆది 4:16-22 ఆఖరి స్వచ్ఛమైన సర్పసంతానముగా లెమెకు ఉండెను. ఈ లెమెకుకు ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె, ఇద్దరు భార్యలుండెను. ఆదా, జలప్రళయమునకు ముందు సిల్లా, యాబాలు అనువాడు లెమెకుకు కలిగిన మొదటి సంతానము అతను “పశువులు గలవాడై గుడారములలో నివసించు వారికి మూలపురుషుడుగా ఉండెను.” (ఆది 4:20) యాబాలు యొక్క జీవన విధానం గమనించినపుడు ఆదా సేతు సంతతి స్త్రీ అయివున్నట్లుగా చెప్పవచ్చు మరియు యాబాలునందలి సేతు సంతతి వారసత్వపు లక్షణాలు ఆమె నుండే యాబాలు పొందుకొనెను. దీనికి విరుద్ధముగా ఆదా రెండవ కుమారుడు యాబాలు మాత్రము కయీను వంశపు లక్షణాలలో ఉండెను. (ఆది 5:21) లేమెకు యొక్క ముగ్గురు కుమారులు కూడా హానోకు యొక్క కాలమునందు ఉండిరి. దేవుడు హానోకును తీసికొని పోకముందు హానోకు భూమిపైన గల దుష్టత్వమును గురించి రెండు రకాల ప్రజల మధ్య అంతర వివాహమును గురించి ప్రవచించెను.

దేవుని తీర్పు ఈ లోకముపైన కుమ్మరించక మునుపే నీతిమంతులైన ఆదాము రక్తపు మొదటి సంతానమును భూమినుండి తప్పించెను.

ఎందుకనగా దేవుడు నీతిమంతులను ఎన్నటికి శిక్షించడు కానీ దుష్టులనే శిక్షించును (ఆది 18:23,25, కీర్త 1:5-6) మెతూషెల ఒక్కడే అత్యంత పెద్ద వయస్కుడు జల ప్రళయమునకు ముందుగా మరణించిన ఆఖరి వాడుగా ఉండెను.

నీతిమంతుడును మొదట జన్మించిన వాడుగా ఉన్నప్పటికీ నోవాహు జల ప్రళయము గుండా వెళ్ళవలసివచ్చినది. దీనికి గల కారణం ఏమిటంటే నోవాహు ఒక

లోక సంబంధపు స్త్రీని వివాహమాడినందున అని చెప్పవచ్చు. ఏదేమైనా దేవుని కృపకు నోవాహు పాత్రుడుగా ఉండెను. (ఆది 6:8,9) తన కుటుంబముతో సహా జలప్రళయము నుండి రక్షింపబడెను. మహా శ్రమల గుండా నడచుటకు విడువబడిన బుద్ధిలేని కన్యకలకు సాదృశ్యంగా నోవాహు ఉన్నాడు.

**ముగింపు:-** దేవుని యొక్క మూల ప్రణాళికలో ఆదాము అవ్వలు దేవుని కుమారులను కుమార్తెలను దేవుని కొరకు కనవలసియున్నది. (ఆది 1:26-28, 2:21-24) అయితే సాతాను సర్పము ద్వారా అవ్వను మోసగించి సర్పము యొక్క దుష్ట ప్రవర్తనలను అవ్వలోనికి ప్రవేశపెట్టి అవ్వ రక్తమును మలినముచేసి భ్రష్ట పరచినది. అవ్వ యొక్క అండములో ఐక్యము జరిగి కయీనును కనుట జరిగెను. కనుక కయీను సాతాను సర్పము యొక్క ప్రతినిధిగా ఉన్నాడు. కయీను సాతాను ఆత్మ యొక్క పూర్తి సహజగుణములను, సర్పము యొక్క శరీరసంబంధ లక్షణములు కలగవలసిన వాడుగా ఉన్నాడు. (అనుబంధం 8 చూడండి) ఈ రెండు రకాల రక్త సంబంధాలు ఒకటి కయీను, మరియు షేము అనగా హేబేలుకు బదులుగా కనిపిస్తాడు. జల ప్రళయము మనకు ముందు ఈ రెండు రక్త సంబంధాలు వేరు వేరుగా ఉన్నాయి. షేము వంశావళిలో ఆఖరిగా పుట్టిన జ్యేష్టునిగా నోవాహు ఉండెను అతని భార్య ఒక కనానీయురాలుగా కాని మిశ్రమ స్త్రీగా గాని వుండెను. ఆమె నోవాహుకు ముగ్గరు కుమారులను కనెను. యాపేతు, హాము, షేము వీరి సంతానము భూమి యందంతట వ్యాపించెను. ఆది 9:18.

## ఆది పాపము ఏమైయున్నది? What was therefore the original sin?

సర్పము ద్వారా సాతానుతో శారీరక వ్యభిచారము ద్వారా అవ్వలో తన బీజమును ప్రవేశ పెట్టెను. అనగా సాతాను మన యొక్క దుష్టత్వాన్ని, పాప లక్షణాలను మానవులలోనకి ప్రవేశపెట్టెను. అవే సర్పము యొక్క సంతానముగా యున్నవి. అనగా చెడు వినే మానవులలో ప్రారంభమై దేవునిలో తమకు గల సంబంధంపై ప్రభావం నుండి నేలమట్టునకు ఆత్మీయంగాను శారీరకంగాను దిగజారెను. ఇదియే ఆది పాపము. ప్రతి మానవుడు తరమువారు లక్షణాలను గుణాలను బట్టి నోవాహు ముగ్గురిలో ఒకనికి చెందిన వారసులుగా ఉంటారు.



# సెక్షన్ - 2 సిద్ధాంత ప్రతిపాధన

## సర్పసంతానము

*"అందుకు దేవుడైన యెహోవా సర్పముతో నీవు దీనిని చేసినందున పశువులన్నింటిలోను భూజంతువులన్నింటిలోను నీవు శపింపబడిన దానవై నీ కడుపుతో ప్రాకుచు నీవు బ్రతుకు దినములన్నియు మన్ను తిందువు. మరియు నీకును స్త్రీకిని నీ సంతానమునకును ఆమె సంతానమునకును వైరము కలుగజేసెదను. అది నిన్ను తల మీద కొట్టును, నీవు దానిని మడిమె మీద కొట్టుదువని చెప్పెను. (ఆది 3:14,15)*

### జంతువులపై మానవుని ఆదిపత్యము

ఆదికాండము నందలి సృష్టి ప్రారంభమును పరిశీలించినపుడు దేవుని సృష్టిలో చివరిది మానవుడు. దేవుని స్వరూపమందు దేవుని పోలికలలోను దేవుని కుమారుడైన ఆదాము చేయబడి. ఫలించి విస్తరించి భూమిని నిండించి ఏలుదని చెప్పెను. అంతేకాక భూమిపైన ప్రాణమున్న వాటిపైన అధికారమును దేవుడిచ్చెను. (ఆది 26–28) కనుక ఆదాము దేవుడు సృజించినవాటిన్నటిలోను గొప్పవాడుగా ఉన్నాడు.


### పునరుత్పతి నియమము

ఇది (ఆదికాండము 10,11,12 మరియు 24) నుండి ప్రారంభమైనది. ప్రాణమున్న ప్రతిదీ అది చెట్టు కాని జంతువు గాని క్రమాన్ని బట్టి ప్రతిదీ తమను పోలిన జీవులను ఉత్పత్తి చేయాలని ఆజ్ఞాపించెను. దీనిని బట్టి రెండు వేరువేరు జంతువులను కలుపు సంకరణము చేయుట దేవుని ఆజ్ఞను ఎదిరించటమే అగును. దేవుని ఈ యొక్క ఈ నియమమును మీరి మానవులు సర్పముతో సంకరణము జరుగుట వలన అది పాపముగా మారి తరము నుండి తరమునకు ఈనాడు మన అందరికి మరణము సంప్రాప్తించుచున్నది.

### భూమిపైన ప్రతి చెట్టు మంచిదైయున్నది

సృష్టి చేయడం పూర్తిచేయటం తరువాత మొదటి సబ్బాతు దినమున విశ్రమించెను. దేవుడైన యెహోవా నేలమంటితో నరుని సృజించి వాని నాశికారంధ్రములలో జీవ వాయువు ఊదగా నరుడు జీవాత్మ ఆయెను. అప్పుడు దేవుడు ఆదామును ఏదేను తోటలో ఉంచి దానిని అలంకరించుట పూర్తిచేసెను. ఆ తోట నేలనుండి ఆదాము తినుటకు మంచిదిగా నుండు వాటిని ఇచ్చు చెట్లను మొలిపించెను. వీటితో పాటు రెండు వేరైన చెట్లను గురించి కూడా నిలిపెను. వాటిపేర్లు జీవ వృక్షము, మంచి చెడుల జ్ఞానమునిచ్చునది. అని శరీర

సంబంధ మనస్సు గలవారు గ్రహిస్తారు. అవి నిజముగానే అక్షరార్థమైన చెట్లని వారు ఆ చెట్ల యొక్క పండ్లను తిన్నారని భావిస్తారు. అయితే ఆదికాండము 2:9లో దేవుని మాటకు విరుద్ధముగా కనిపిస్తుంది. ఎందుకంటే అవి నిజముగానే తినకూడని పండ్లే అయితే మరియు దేవుడైన యెహోవా



Carnal Interpretation of Garden Scene.

చూపునకు రమ్యమైనదియు ఆహారమునకు మంచిదియు అయిన వృక్షములను... మొలిపించెను. చూడండి ప్రతి చెట్టు కూడా ఆహారము కొరకై మంచిదై యున్నది. అయితే నేలనుండి మొలచిన చెట్లకంటే ఈ రెండు చెట్లు వేరైయున్నవి. (ఆది 2:9బి)

## శరీర సంబంధపు బోధ

శరీర సంబంధ మనస్సుగలవారు బైబిలు నుంచి తమ వ్యక్తిగతమైన ఆలోచనలు భావనలు సంఘసిద్ధాంతములు వారి ఆచారములు కొనసాగిస్తూ ఇలాగ చెపుతుంటారు. దేవుని వాక్యములోని మర్మములు గ్రహించుటకు పైవిధమైన మాటలను నమ్మే పిల్లల వలె మనముండక వాటిని విడిచి ఎదిగినవారివంటి జ్ఞానము మనము కలిగియుండాలి. దానికి గాను లేఖనాలను గ్రహించే జ్ఞానము మనకు అవసరము.

## పరిభాషను గ్రహించుట

సర్పసంతానము అనే సిద్దాంతము (ఆదిపాపము అనే సిద్ధాంతము) రూపించబడిన ఒక పురాణము, ఒక ఇతిహాసము లేక కల్పితమైన కథ కాదు కానీ అక్షరార్థమైన చరిత్రసత్యములను ఆధారంగా నొక్కి చెప్పబడిన ఒక ప్రత్యేకమైన చిత్రణ. పూర్వకమైన భాషలో వాడబడెను. ఒక ప్రత్యేకపు భావ ప్రకటన చిత్రణ పూర్వకమైన భాష ఎప్పుడు వాడతారంటే ఒక విశ్లేషణ ఉద్దేశ్యము ఉంచబడి అక్షరాల రూపంలో దాచబడిన సత్యము వైపు నడిపించి దానిని గురించి తెలుసుకొనునట్లు దేవుడు నడిపిస్తాడు.

ఆది 2:9 వచనము యొక్క రెండవ భాగం చూద్దాం ఆ తోట మధ్యను జీవ వృక్షమును మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్షము అను పదము ఒక వేరైన ఆలోచనను మనలో కలిగిస్తుంది. దీని ప్రత్యేక భావము ఎప్పుడు అర్థమవుతుందంటే వివిధములైన పరిభాషలను లోతుగా అధ్యయనం చేసినపుడు మరియు ఆ పరిభాష వాడబడిన ఇతర సందర్భాలు వాటి మధ్యగల పోలికలను పరిశీలించాలి. ఏదేమైన సర్పసంతానము అనే సిద్ధాంతమును గ్రహించుటకు మనం తప్పనిసరిగా క్రింది పదాల యొక్క పరిభాషను పరిశీలన చేద్దాం.

“జీవవృక్షము” మంచి చెడుల జ్ఞానము నిచ్చు వృక్షము ‘తోట మధ్యలో’ ‘తినుట’ ‘ఫలము’

‘Tree’ చెట్టు అనే పదము బైబిలు నందు భిన్నమైన వాటికి సూచనగా ఇవ్వబడినది. ప్రభువైన యేసుక్రీస్తువారు. ఒక రాజ్యమునకు ఉపమానముగా చెప్పెను. (లూకా 21:29) బెత్సాయిదాలో గ్రుడ్డి వానిని స్వస్థపరచిన సందర్భములో ఒక మనుష్యునికి పోలికగా చెప్పెను. (మార్కు 8:24) పాత నిబంధన కాలమందు ఒక రాజునకు పోలికగా వాడెను (దానియేలు 4:10, సామెతలు 3:18) నందు జ్ఞానమని అయితే ఒకరికొకరు ప్రక్కన అనియు ఆది కాండము 2,3 నందు వృక్షము అను మాట రెండు భిన్న అర్థాలకు వాడబడినది. 1. భూమి నుండి మొలిచే సహజమైన చెట్టు అని, 2. ఏదేను వనము మధ్యన అనియు అర్థము ఆ తోట మధ్యలో అనగా అక్కడ ఏమి ఉంటాయి అవేమిటి? ఒక వేళ అక్షరార్థముగా వృక్షము అని వ్రాయబడినా, అన్ని మాటలకు వృక్షాలు అని అర్థము కాదు.

ఆ విధముగా వనము అనగా చెట్లతో కూడిన అక్షరార్థమైన వనము అని కాదు. అది ఒక ప్రాణముగా కూడా చెప్పవచ్చు. (యిర్మియా 31:12) Shirne (యెషయా 65:3) లేక మానవ శరీరము (పరమగీతము 4:8) ఏదేను వనము అను పదానికి అక్షరార్థము చెట్టుగా ఉన్ననూ దాని సాధృశ్యము ఆత్మీయ అర్థము మాత్రము 1. విత్తనము నాటబడు ప్రదేశము లేక నాటబడిన విత్తనము ఫలించెడి ప్రాంతము 2. ప్రజలకు ఆహ్లాదము నిచ్చుటకై చేసెడు వ్యవసాయ సాగుకొరకు ఒక వేళ ఏదేను తోట అనునది ఒక వృక్షములలో కూడిన వనమే. అయితే ఆదికాండము 2:9లో చెప్పబడినది ఆలాంటి తోట మాత్రం కాదు.

Eat తిను అను పదము ఆహారమును నోటిలో తీసుకొనుట అని to eat అనగా to partake పంచుకొనుట అనే అర్థం సామెతలు 30:20 ఒక చక్కని అర్థాన్ని ఇస్తుంది. ఒక వ్యభిచారి అయిన స్త్రీ జారత్వములో పాలుపుచ్చుకొనుటను తెలుపుతుంది. అనగా ఆ స్త్రీ తనకు బర్త కాని వారితో ఉండటం ఆమె వ్యభిచరించి నాకేమి తెలియదు అని చెప్పును. కీర్తన 127:2, సామెతలు 1:31, 13:2, యిర్మియా 15:16, హోషేయా 10:13, యోహాను 6:56 చదవండి.

**గమనిక:-** ఇతర సందర్భాలలో వాడిన Eat తిను అను Concordence 398 akal (Lit or fig) see also 5060 “haga” అను పదంలో “Touch” లూకా, ఆదికాండము 3:3 అవ్వచేత చేర్చబడిన ఒక పదముగా ఉండి ఆదాముతో 2:17 దేవుడు చెప్పిన దానిని అవ్వ మరికొంత (తాకు) లేక ముట్టకూడదనియు జతచేసింది. “haga” means : n euphenism తేలికగా చెప్పాలంటే అబద్ధము చెప్పుట ఒక స్త్రీతో అబద్ధమాడుట సరియైన

అనేకమంది గొప్ప వేదాంతవేత్తలు చేస్తున్న ప్రచారం ఏమిటంటే ఉన్నత దేహులు అనేవారు పడిపోయిన కొన్ని దూతలు భూమిపైన స్త్రీలలో కలియుట వలన ఉన్నత దేహులు జన్మించియుంటారని చెబుతారు. కొందరైతే పడిపోయిన దేవదూతలు కొందరు మనుష్యులలోనికి చొరబడుటం వలన అలాంటి వారుగా పుట్టారని చెబుతారు. వారు అలా పుట్టుటకు కారణం కొందరు స్త్రీలతో కలియుట వలన ఇది జరిగివుండవచ్చని చెబుతారు. ఇలాంటి బోధలన్నీ అబద్ధమని లేఖనాలు చదివిన వారికి తెలుస్తుంది. దేవుని కుమారులు అంటే దేవుని దూతలని వాక్యములో ఎక్కడా వ్రాయబడిలేదు. ఒక్క మత్తయి సువార్త 28:19 ని వారు చెబుతున్న తప్పుడు బోధకు ఆధారంగా చెప్పుకుంటారు. మారుమనస్సుపొందిన వారికి మూడురకాల బిరుదుల బాప్తిస్మము ఇస్తున్నవారు ఇలాంటి వేదాంత వేత్తలు ఈ యొక్క వాదనను వాడుకుంటుంటారు. (యోబు 1:6, 2:1 ని పరిశీలించండి) దేవుని కుమారులంటే దేవదూతలు అనే చెప్పుకొనుటకు వాడతారు. చాలామంది తప్పుడు బోధకులు ఒకానొక రోజు దేవదూతలు కూడా దేవుని ఎదుట తీర్పు నిమిత్తం నిలుస్తారని అంటారు. యధాలాపనగా బైబిలును చదివేవారికి ఇలాంటి ఆలోచనలే పుడతాయి (యోబు 38:7)

అనేక మంది వేదాంత వేత్తలు జలప్రళయం అనేది ఉన్నత దేహులను నాశనము చేయుట కొరకే అని చెబుతారు. ఎందుకంటే ఈ ఉన్నత దేహులు పడిపోయిన దేవదూతలకు భూలోకపు స్త్రీలకు కలిగారు కనుక వారి వలన భూమిపైన ఒక రోజు ఒక స్థలము వాటి కొరకు ఉంచెను. (యూద 6:2, పేతరు 2:4) ఒక వేళ వారు చెప్పేది నిజమయితే జలప్రళయం తరువాత ఉన్నత దేహులు ఎలా కలిగారు.

దేవుని కుమారులు అనగా ఒక ప్రత్యేకమైన బంధము మానవులు దేవునితో కలిగి ఉండుట వలన దేవుని కుమారులుగా ఉన్నారు. ఆ విధంగా షేతు సంతతి ప్రజలు

ఉన్నారు. తండ్రి మరియు కుమారుడు అను మాటలు ఇరువురు మధ్యగల సంబంధాన్ని మరియు ఒకరి నుండి ఒకరు కలిగినట్లుగా కారణం చూపుతుంది. ఫలించి విస్తరించి అనే మాటలు దేవుని దూతలకు సంబంధం లేదు. ఎందుకంటే అవి ఒక దాని నుండి మరికొన్ని పుట్టునట్లుగా దేవుడు వాటిని చేయలేదు. (మార్కు 12:25, యోబు 38:7, దాని 8:10, ప్రకటన 1:16, అపో.కార్య 1:20, 8:12, 9:1)

## 5. NO MORE PHYSICALLY PURE SERPENT RACE AFTER THE FLOOD

కొంతమంది చెప్పే తప్పుడు బోధ ఏమిటంటే ఓడలోని 8మంది గాక ఎక్కువే వచ్చారని చెబుతారు. ఇలాంటి గొప్ప తెలివైన బోధకులు దేవుని వాక్యాన్ని వాక్యం యొక్క విలువను తగ్గించివేస్తున్నారు. ఎందుకంటే నోవాహు యొక్క కుటుంబము సంవత్సరం కాలం వరకు ఓడలోనే ఉన్నారని చెబుతారు. ఆదికాండము 7:11, 8:14, ఆదికాండము 8:18 ఏమని చెపుతుందంటే ఎనిమిదికంటే ఎక్కువ ఆత్మలు ఓడలో ప్రవేశించి సంవత్సరం తరువాత ఆరిన నేలపైన దిగినట్లు చెబుతారు. ఒక తప్పుడు బోధ బోధిస్తారు. (ఆది 8:18) స్పష్టంగా చెప్పేదేమిటంటే 8కంటే ఎక్కువ ఆత్మలు కాదు కాని(Same eight souls) మరొక తప్పుడు బోధ ఏమంటే నోవాహు భార్య ఒక కనానీయుతో అక్రమంగా ఉ ండుటవలన ఆమె గర్భము ధరించిన స్థితిలో ఓడలోనికి ప్రవేశించినదని చెబుతారు. ఇంకొక తప్పుడు బోధ ఏంటంటే నోవాహు మరొక భార్య ఉందని (ఓడలో ఆమె రహస్యంగా ఉ ంచబడినదని చెబుతారు) ఆమె ఒక కనానీయుని వలన గర్భము ధరించినదని కూడా చెబుతారు. మరొక తప్పుడు బోధ ఏమిటంటే నోవాహుకి కోడళ్ళు కనాను పురుషులతో వ్యభిచరించుట వలన గర్భము ధరించి ఓడలోనికి ప్రవేశించినారని చెబుతారు. ఇలాంటి తప్పుడు బోధలు ఆధారం చేసుకొని సర్పము యొక్క సంతానము ఇంకా కొనసాగుతున్నదని భావిస్తారు. ఇలాగే కొందరు క్రైస్తవులు వైట్ క్రిస్టియన్స్ అని పిలువబడే కొందరు లేక బ్రిటిష్ ఇశ్రాయెలైట్స్ అను వారు తామే అసలైన ఆదాము సంతతి వారమని చెప్పుకుంటారు. లేఖనాలలో యోహాను 3:37-44, మత్తయి 13:38-39 లను తమ బోధలకు ఆధారంగా చూపుతుంటారు. అయితే అలాంటి వారి విధానాలు, మత పద్ధతులు వారి సిద్ధాంతములు చూస్తాము. వారిని అక్షరార్థమైన సర్పసంతానముగా చెప్పుట లేదు కాని కయీను వలెను వీరు కూడా హేబెలు యొక్క ప్రత్యక్షతకు వ్యతిరేక దిశగావున్నారు. ఎలాగంటే హేబేలు చెప్పినదానిని తప్పని తానే కరెక్ట్ అని దాని కోసం హేబేలును చంపిన తప్పుడు మతపు ఆచారమును నమ్మిన కయీనువలె యేసుక్రీస్తు బోధను నమ్మక ఆయనకు కూడా రాళ్ళతో కొట్టి చంప చూసిన రీతి మనకు తెలుసు.

ముందుగానే ఆది 3:15లో చెప్పినట్లు గానే (యోహాను 8:37–44 మరియు మత్తయి 13:38–39) రెండు భిన్న వర్గాల మధ్యగల వైరాన్ని తెలుపుతాయి. కొన్ని సందర్భాలలో గోధుమలు, గురుగులు ఒకే చోట పుడతాయి. ఆయన చెప్పుచున్న దాని భావం చూద్దాం "నేను నా తండ్రి యొద్ద చూసిన దానినే చేస్తున్నాను, మీరు మీ తండ్రి దగ్గర చూసిన దానినే మీరు చేస్తారు? (యోహాను 8:23) "మీరు భూసంబంధులు నేను పైనుండి వచ్చిన వాడిని మీరు లోకసంబంధుటలు, నేను ఈలోకమునకు చెందినవాడిని కాను. ఆయన తన శత్రువులతో (అనగా మత సంబంధులుగా మారిన – స్వనీతి పరులుగా వున్నవారితో) మాట్లాడుతూ ఆయన తాను మన తండ్రి దగ్గర నుండి గ్రహించిన దానిని, నేర్చుకొన్న దానిని అన్న (సాతాను) విషయాన్ని చెబుతున్నాడు. ఆ విధంగానే యూదులు కూడా తమ తండ్రియైన వాని నుండి గ్రహించినదానినే చేస్తున్నారు అని యేసు చెప్పెను. వారు గ్రహించినది నేర్పినది, పొందుకొనినది అంతయు, ఈ లోక అధిపతియైన అపవాది జ్ఞానం అది దేవుని సత్యమునకు వ్యతిరేకముగానుండెను, తమను తాము దేవునికి వ్యతిరేకముగా నిలుపుకొనుట జరుగును. ఆయన చెప్పినట్లుగా "మీరు మీ తండ్రియైన దుష్టుని సంబంధులు" గమనించండి సర్పము నిజముగా దుష్టునిగాలేదు కాని సాతాను చేతిలో ఒక పాత్రగా ఉండి కయీనుకు తండ్రిగా ఉన్నాడు.

"మీరు మీ తండ్రియైన అపవాది సంతానమని" చెప్పిన మాటను గమనిస్తే (యోహాను 8:41) "మేము వ్యభిచారము వలన పుట్టినవారము కాదు మా తండ్రి అబ్రహాము అని చెప్పిరి" దీనిని బట్టి యూదులు అవ్వ మరియు సర్పము మధ్య ఏదేను తోటలో జరిగిన దానిని గురించి దాని ఫలితంగా కయీను జన్మించిన విషయం తెలుసని అర్థమవుతుంది. కయీను వారు సత్యమైన దేవుని ప్రత్యక్షతకు త్రోసివేసి భేధమైన వాటిని మతాచారములుగా ఏర్పరచుకొనియున్నారు. దీనిని బట్టి సాతాను ప్రతి యుగంలోను ప్రతి తరంలోను తనదైన సర్ప సంతానమును కలిగియున్నది. వారు ఎల్లప్పుడు తమకు తోచినది తప్ప దేవుని వాక్యం ఏమి చెప్పినా వినని వారుగావుంటారు. (ఇలాంటి వారు మతపు మౌఢ్యులుగా) (Relegion Snakes) గా రెండు చేతులు, రెండు కాళ్ళు వుండి తోకలేని పాములుగా వున్నారు) ఇలాంటివారు పా.ని. లోను క్రొ.నిబంధన సమయంలోనే కాక నేటికి వున్నారని చెప్పెను. ఇలాంటి వారు అతిపెద్ద సంస్థలను నడిపేవారుగా వుంటారు. ఇలాంటి వారు వేదాంత శాస్త్రంలో డిగ్రీలను కలిగివుంటారు. ప్రత్యేక పేర్లను కలిగివుంటారు. (ఆర్చిబిషప్‌లు, పరిసుద్ధ రెవరెండ్లు, కార్డినల్స్, అని రకరకాల పేర్లు కలిగివుంటారు.) వారు మనుష్యుల యొక్క ఆచారములను బోధించి, వాక్యమునకు వ్యతిరేకమైన అనగా ఆరాధించులాగున వాక్యమునకు విరుద్ధముగా నడచునట్లు ప్రేరేపిస్తారు. వీరిని యేసుక్రీస్తు

ఖండించారు. "అయ్యో వేషధారులైన శాస్త్రులారా, పరిసయ్యులారా ఒకని మీ మతములో కలుపుకొనుటకు మీరు సముద్రమును భూమిని చుట్టివచ్చెదరు" ఏర్పరచబడిన సంస్థల సంఘాల ద్వారా ఇలాంటి అబద్ధబోధకులు పుట్టుకువస్తున్నారు. ఇలాంటి వారు పరలోకరాజ్యంలో ప్రవేశించరు. ప్రవేశించాలని కోరుకొనేవారిని ప్రవేశింపనివ్వరు. దయ్యములు కూడా దేవుడొక్కడే అని నమ్మి వణుకుచున్నవని యూదా 2:19 నేడు అనేక దయ్యములు ఉన్నాయి. అవి రెండు కాళ్ళతో నేడు భూమి మీద నడుస్తున్నాయి. ఇలాంటి వారిని ప్రతి కాలంలోనూ సాతాను ఏదేనులోని సర్పమును వాడుకున్నట్లుగా వాడుకొనుచు వాక్యమునుండి విశ్వాసులను తప్పించి వాక్యమునకు వ్యతిరేకముగా నిలుచువారిగా చేస్తున్నది. అయితే ముందుగా ఆయన ఎన్నుకొన్న వారిని ఆయన నడిపించి ఇలాంటి వారి విషపు బోధనుండి తప్పించును. (మార్కు 16:18)

## 6. హాము చేసిన పాపము ఆదికాండము 9:20-27

చాలా కాలము వరకు బైబిలు నందలి ఈ కొన్ని వచనములు బైబిలు విద్యార్థులకు మర్మముగానే ఉన్నవి. హాము పాపమునకు సంబంధించి 3 విధాలైన అభిప్రాయములున్నవి. రెండు బలమైన అభిప్రాయములు (1) హాము వస్త్రహీనుడైన తన తండ్రిని గురించి తన అన్నలతో చెప్పుట, (2) మద్యము త్రాగి మత్తుడై నిద్రిస్తున్న తన తండ్రితో (Homo sexual) తప్పుగా ప్రవర్తించుట.

**గమనిక:** ఈ రచయిత పరిశీలనలో ఇదంతా ఒక అనాలోచనతో కూడ్చినదిగా తేలినది. ఒక కొడుకు తన తండ్రిని తెలియని రీతిగా నగ్నంగా చూడడం పాపమెలా అవుతుంది. (ఒక్కోసారి యాక్సిడెంటల్‌గా కుమారుడు తన తండ్రిని, కుమార్తె తన తల్లిని చూడడం జరుగవచ్చు) అయితే వారి మనస్సులో అక్రమమైన అలోచన ఉండకూడదు. బహుగా త్రాగి పడియున్న వారు అక్రమంగా ఎలాప్రవర్తిస్తారు (స్వలింగసంపర్కుల) ఒక వేళ అది ఒక అత్యాచారము అవుతుంది.

మరొక అనాలోచిత భావన: హాము తన తండ్రితో నీచంగా ప్రవర్తించాడని మరికొందరేమో హాము కాదు కనాను తప్పుగా ప్రవర్తించాడని చెబుతారు.

ఆఖరికి సాధారణంగా త్రోసివేయబడేది కాని ఆలోచన చేయతగినదియైన భావన ఏదనగా హాము తన తల్లియైన నోవాహు భార్యతో పాపము చేయుట. ఇది నిజము మాత్రమే కాదు కాని, అది పాపము అను సిద్ధాంతమునకు ఒక క్రమమైన రీతిలో ప్రత్యక్ష పరచ బడినది. దీనివలన జల ప్రళయం తరువాత కూడా పాపము కొనసాగుటయు మానవుల పతనము కొనసాగింపునకు అర్థమవుతుంది.

**గమనిక:** ఈ పుస్తక రచయిత ఒక బైబిలు విద్యార్థితో మాటలాడినపుడు ఆయన ఆశ్చర్యపోయెనట. ఈ విషయమై అడిగినపుడు హాము తన తండ్రి మానమును చూచెను అంతేకాని దేవుని మనుష్యుడైన ఒకని భార్య ఈలాంటి అపవిత్రమైన పనిని ఎలా చేస్తుంది? అతని తలలోనుండే బైబిలు జ్ఞానము ప్రవహిస్తున్నట్లు మాట్లాడుట జరిగెను. అతని దృష్టిలో దుష్టులైన స్త్రీ పురుషులే ఇలాంటి తప్పైన పాపము జరిగిస్తారని అనుకుంటాడు. ఏర్పరచుకొన్న సంఘ శాఖలు సిద్ధాంతములు ఇలాంటి రీతిగా మనలను తయారుచేస్తాయి. సెక్స్ కలయిక అనేది ఒక చెడ్డమాటగా అనేక క్రైస్తవుల దృష్టిలో వుంటుంది. అలాంటి వారు ఆపదాన్ని కప్పిపెడతారు. అదేవిధంగా మానవుల పడిపోవుటకు గల కారణాన్ని కూడా అలాగే హాము చేసిన పాపమును కప్పి "అది ఒక ఆపిల్ పండు అని లేక మరొక పండు అని" తండ్రి వస్త్ర హీనుడైన విషయాన్ని నలుగురికి చెప్పాడని చెబుతారు.

ఏదెలాగున్నా ఆ అధ్యాయంలోని 5 వచనాలు కూడా ఒక భిన్నమైన కోణంలో దాచబడిన రీతిగా గ్రహించడానికి కష్టంగా ఉన్నట్లుగా ఉన్నది.

దేవుడు కొన్ని సత్యములను తనదైన పద్దతిలో మర్మముగా బైబిలునందు వ్రాయించాడు. జ్ఞానులకు, గర్విష్టులకు దూరంగా ఉంచాడు. అనేక సంధర్భాలలో అలాంటి విషయాలను హెబ్రి, అరామిక్ మరియు గ్రీకు భాషలలోను ప్రకృతి సంబంధియైన విషయాలను ఆత్మీయరూప విషయాలను పోల్చెను. దీనిని గ్రహించినట్లైతే అప్పుడు మనతో దేవుడు వ్రాయించిన అనేక ప్రత్యేక వచనాల యొక్క భావం తెలుస్తుంది. కనుక లేఖనాలను జాగ్రత్తగా చదివి గ్రహించండి.

ఇక్కడ మీరు నమ్ముతున్న దానికి వ్యతిరేకముగా కొన్ని ఉన్నవి. ఇక్కడగల కొన్ని ఆలోచనలు మిమ్ములను రెచ్చగొట్టవచ్చు పరిశుద్ధాత్మ దేవుడు మీకు వెలుగు ప్రసాదించును గాక!

(ఎ) స్పష్టంగా దీనిని అర్థం చేసుకోండి. నోవాహు వ్యవసాయం చేయనారంభించి ద్రాక్షాతోట వేసెను. పిమ్మట ద్రాక్షారసము త్రాగి మత్తుడై తన గుడారంలో వస్త్ర హీనుడుగా ఉండెను. ద్రాక్షారసము తయారుచేయుట ద్రాక్షారసము త్రాగుట అను అపరాధమును బట్టి నోవాహుకు తప్పకుండా తీర్పురావలసివుండెను. క్రమక్రమంగా అతను ఒక త్రాగుబోతుగా మారెను. ఒక రోజు నోవాహు త్రాగి (drunken) అతని కుమారులలో ఒకరు వస్త్ర హీనుడైన (uncovered) అతని చూసెను (Saw) హాము తన తండ్రి వస్త్రహీనుడైయుండుట చూసి, మనం తెలుసుకోవాలనుకుంటున్న అంశం యొక్క మర్మాన్ని గ్రహించాలంటే గమనించవలసిన పదం తన తండ్రిని చూడటం కాదు. కాని Uncovered అనే మాటను చూద్దాము.

(బి) లేవీయులకు వ్రాసిన 18,19 అధ్యాయములను చదవాలి. మనం పరిశీలించుచున్న పదాలకుగల అర్థాన్ని చూడాలి వస్త్రహీనుడు దిగంబరత్వం (18:6–8) lieth with uncovered... naked ness (20:11) మరియు nakedness

గమనిక: ఆదికాండమునకు మరియు లేవికాండమునకు రెండింటికి మోషే రచయిత వాటిలో వ్రాయబడిన పదములు, వాటి అర్ధములు దాదాపుగా బేధము లేకయే ఉండును. "వస్త్ర హీనులు" మరియు Saw the Nakedness of His Father దీనిని బట్టి హాము తన తండ్రి భార్యతో గడిపెను అని గ్రహించాలి.

(సి) ప్రతివారు హాము కుమారుడైన కనాను శపించబడుటకు హాము కారణం అని హాము తన తండ్రి వస్త్రహీనుడైయుండుట చూసి తన సోదరులకు హాము చెప్పుట వలననే ఇది జరిగెనని నమ్ముతారు. వీరికంటే అడవి గాడిదలు ఇంతకంటే చక్కగా గ్రహిస్తాయి. ఆదికాండము 9:24 చదవండి. "Ham had done something to Noah and not simply saw his naked body. He had brought Shame to Noah (when he lay with his mother) Uncovering his Father's nakedness. This caused Noah to curse canaan.

దానికి గాను నోవాహు కనానును ఎందుకు శపించాలి? హాము యొక్క మిగిలిన కుమారులను ఎందుకు శపించలేదు? కనాను హాముకు తన భార్యకు పుట్టిన సంతానము గనుక నోవాహు కనానునే శపించెనా? ఒకవేళ నోవాహు హాము తనను చూసెను కనుక అతని కండ్లను శపించవచ్చును కదా? లేక అందరికి చెప్పెను కనుక అతని మనస్సుని (Brain) శపించవచ్చుకదా? నోవాహు త్రాగి మత్తుడై యున్నప్పుడు హాము గనుక వత్తిడి చేసినట్లైతే హాము యొక్క లైంగికావయవములను శపించుట సముచితంగా ఉండేది. "హాని కలిగిన యెడల నీవు ప్రాణమునకు ప్రాణము, కంటికి కన్ను, పంటికి పళ్ళు, చేతికి చేయి, కాలుకు కాలు, వాతకు వాత, గాయమునకు గాయము, దెబ్బకు దెబ్బయు నియమింపవలెను" (నిర్గమ 21:23–25)

మరి కనాను ఎందుకు శపించబడాలి?

ఆది 9:22 నందు దేవుడు హాము చేసిన దానిని గుప్తంగా వ్రాయించియుంచెను. "అప్పుడు కనానుకు తండ్రియైన హాము తన తండ్రి వస్త్రహీనుడైయుండుట చూసి బయట నున్న తన సహోదరులకు తెలిపెను" (ఆది 9:22)

"ఓడలోనుండి వచ్చిన నోవాహు కుమారులు షేము, హాము, యాపేతను వారు, హాము కనానుకు తండ్రి" (ఆది 9:18)

కనాను (పాపము వలన) అక్రమ క్రియ వలన కలిగెను గనుక దానికొరకే దానిని గుర్తించుటకే దేవుడు ప్రత్యేక రీతిగా వ్రాయించెను. (వస్త్రహీనత... తండ్రి వస్త్రములను చూచుట) ఆపాపమే అపవిత్రమైన కలయిక ద్వారా పుట్టెను గాని హాముకు అతని భార్యకు కలిగిన సంతానము కాదు. ఆ అపవిత్రమైన క్రియవలన కనాను జన్మించెను. కనాను ఉన్నతదేహులు జన్మించుటకు కారణమయ్యెను. (ఆది 10:15-19). కనాను ఒక శాపగ్రస్తమైన సంతానముగా ఉన్నాడు. కనుక నోవాహు తాను సరియైన రీతిగానే తీర్పు నిచ్చెను. నోవాహు శపించిన విధానం ఇతరులకు చెప్పుట మాత్రమేకాదు (గమనించండి: నోవాహు భార్య హాముతో అపవిత్రమైన కార్యము జరిగించి బిడ్డను కనిన తరువాత నోవాహుకు పిల్లలను కనలేదు)

హాము అతని తల్లి కలసి ఒక అసామాజమైన క్రియ జరిగించినారు. ఇది అప్పటికప్పుడు నోవాహు త్రాగిమత్తుడై గుడారములో పడిన సమయములో అకస్మాత్తుగా జరిగినట్లుగా కనిపించినా అంతకు ముందు ఒక అవగాహన కలిగియుండవచ్చు.

గమనిక: పురాతన చారిత్రక గ్రంథాలలో హాము మనుమడైన నిమ్రోదు హాము వలెనే తన సొంత తల్లిని వివాహమాడినట్లు వ్రాయబడినది.

జల ప్రళయం తరువాత నోవాహు యొక్క ఆసక్తి ఎలాగున్నది? సెక్షన్ (ఎ) చూడండి. దీనికి సంబంధించిన లేఖన భాగాలను ఒక మనుష్యునిపై త్రాగుడు ఎలా ప్రభావితం చేస్తుందో తెలుస్తుంది. ఒక మనుష్యున్ని నిలబడలేని స్థితికి తేవటమే కాక పేదరికం, అపవిత్రత, అన్యాయస్తునిగా, ఇంకా అనేక పరిస్థితులకు పడవేస్తుంది. మరియు కుటంబ సంబంధమైన విషయాలు దాంపత్య సంబంధమైన సమస్యలు, భార్యతో గల సంబంధము మొ॥లగు విషయాలతో మనిషిని బలహీన పరుస్తుంది.

నిఖార్సయిన షేతు సంతతిరాలు కాకపోవటంచేత సర్పసంతానము పోకడలు కలిగియుండుట వలన నోవాహు భార్య ఒక్కమెట్టు క్రిందికి దిగజారింది. నోవాహు ద్రాక్షారసము త్రాగుటకు మత్తుడైపడియుండుటకు అలవాటుపడెను. ఆ సమయములో వీరు పాపము జరిగించుట జరిగెను.

(డి) 23వ వచనము అత్యంత క్లిష్టమైనదిగా వుంటుంది. ఆది 9:20-24 వరకు గల వచనాలను బట్టి హాము మాములుగా తన తండ్రియొక్క దిగంబర శరీరాన్న చూచినట్లు నమ్ముతారు "అప్పుడు షేముకు, యాపేతును వస్త్రమొకటి తీసికొని తమ ఇద్దరి భుజములమీద వేసుకొని వెనుకకు నడిచి వెళ్ళి తమ తండ్రి దిశమొలకు కప్పిరి.

1+2+3 = అని లెక్కలు వేసి సమాధానం చెప్పినంత సులువుగా వచనాలను అర్థం చేసుకొంటామని చెప్పేవారుంటారు.

అయితే దేవుడు మాత్రం ఇలాంటి జ్ఞానులకు, గర్విష్టులకు తెలియకుండునట్లు చేసి తన సత్యములను చిన్న పిల్లలకు బాలలకు తెలియచేస్తుంటాడు.

దేవుడు ఎన్నిక చేసుకున్న ప్రజలైన యూదులే యేసుక్రీస్తువారు బోధించిన మాటలలోని అర్థాన్ని గ్రహించలేక పోయారు. నిత్య జీవం పొందాలంటే తన శరీరాన్ని తిని తన రక్తాన్ని త్రాగాలని చెప్పినపుడు వారు ఆయన మాటలకు అక్షరార్థాన్ని చేసి నరమాంసము తినే నరమాంసభక్షులని బావించారు. ఒకవైపు రోమన్ కాథలిక్స్ (R.C.M) ప్రభువురాలు బోజనాన్ని నిజమైన శరీర రక్తాలని జరిగించేవారు.

(ఇ) 23వ వచనాన్ని పరిశీలన చేద్దాం: "మరియు షేము యాపేతు ఒక వస్త్రమును తీసుకొనని తమ భుజములపై వేసుకొని...

మీరు ఇప్పుడు ఈ వచనాన్ని అక్షరార్థంగానే తీసుకొని ఎలాంటి మర్మం లేనట్లుగానే చూద్దాం అప్పుడు మీకు ఈ ప్రశ్న ఎదురౌతుంది. షేము, యాపేతులు ఎందుకని అంత పెద్ద వస్త్రం తీసుకొనవలసివచ్చింది. దానిని ఇద్దరు తమ భుజములపై వేసుకొని తీసుకెళ్ళేంత.

పరుండియున్న ఒకరిని కప్పటానికి ఒక దుప్పటిని అది 6 అడుగుల పొడవుగలది లేక మరేదైనా అంతే సైజు వస్త్రం వాడతారు కదా?

(ఎఫ్) మరలా ఆ వస్త్రాన్ని గురించి చూస్తే వస్త్రము వస్త్రపు ముక్క కాదు (Not A peice of Garment) వస్త్రము అనగా శరీరాన్ని అలంకరించుకొను ఒక వస్త్రము దీనికి అరామిక్ భాషలోని (ట్రాన్స్‌లేషన్ లో Mantle) అని చేశారు. ఇద్దరు మనుషులు తమ భుజములపై వేసికొని తెచ్చిన వస్త్రము ఎంత పెద్దదో ఆలోచించండి? ఒకవేళ చేతితో చేయబడిన మెతక మరియు బరువైన వస్త్రమయివుంటుంది. ఇదంతా కానట్లయితే అది ఒక అలంకరణ వస్త్రమే అయివుండాలి Mantle. అప్పుడు దానిని వారు దూరం చేసుకొని వెనుకకు నడచుకుంటూ వెళ్లి దానిని కప్పినట్టు చదువుతాము.

(జి) ఒకరు కనుక దాచబడిన దేవుని సత్యములను గ్రహించుటకు దేవుడు వ్రాయించిన దానియొక్క భావనలు వ్యక్తీకరించిన విధానాల పట్టుకొన్నట్లైతే ఆ సత్యము యొక్క చిత్రమును చూడగలుగుతారు.

హాము తన తల్లితో జరిగించిన అపవిత్ర కార్యమును బట్టి సిగ్గుపడక తన సోదరులతో చెప్పెను. ఇది చూడగా జారత్వమును జరిగించు ఒక స్త్రీ పాపము చేసిన

తరువాత ఆమె దానిని ఒప్పుకొనక దానిని తప్పించులాగున ఉండెను. (సామె 30:20). హాము తాను జరిగించిన క్రియను సిగ్గుకరమైనదిగా తలంచలేదు. తన తండ్రికి అవమానము తెచ్చానని భావించలేదు (నోవాహు తాను త్రాగి మత్తుడైపడియుండుట వలన ఎంతటి ఘోర కార్యములకు కారణంగా ఉందో చూడండి.)

షేము యాపేతు ఒక వస్త్రము తీసుకొని వెనుకకు నడచుచు వెళ్ళి తన తండ్రి దిశమొలను కప్పిరి. వారి ముఖములు వెనుకతట్టుగా ఉండెను. వ్రాయబడిన కప్పుట అనే మాట అక్షర సంబంధమైనది. ఇక్కడ వ్యక్తపరచిన భావంను బట్టి జరిగిన క్రియ వారికి అవమానము కలిగించినదిగా ఉన్నదని గ్రహించాలి. అందుకే వారి ముఖములు వెనుకతట్టు ఉంచుకొనిరి.

(ఎచ్) లేఖన భాగల నుండి మీరు(Garment) వస్త్రము అను పదమును మరియు భుజములపై (upon the shoulders) అను పదమును పరిశీలించాలి. మీరు గమనించండి ఆ వస్త్రము (ఒక వస్త్రపు ముక్క కాదు) కప్పవలెను. లేఖనాలు చెప్పుచున్నట్లు ఇరువురు సోదరులు “Laid it upon Both their shoulders” వారి భుజములపై వేసుకొని భారాన్ని భరించి నెరవేర్చవలసిన ఒక భాధ్యతగా ఉంది. అటు తరువాత కొద్ది సేపటికి నోవాహు మత్తునుండి లేచి (నోవాహు మద్యముచేత మత్తుడై ఆలాగున చాలా సమయము ఏమి జరుగుచున్నదో గ్రహించలేని అచేతనావస్థలో ఉండెను) హాము తనకు చేసిన దానిని తెలుసుకొనెను.

(ఐ)... వారు తమ తండ్రి దిశమొలను చూడలేదు” ఇది మనం గ్రహించవలసిన మాటలు షేము, యాపేతు తమ తల్లితో ఎటువంటి అక్రమ కార్యమును జరిగించలేదు అప్పటికి ఇంకా నోవాహు మద్యము మత్తులోనే యుండెను.

## 7. షేతు సంతతి జ్యేష్టులలో నోవాహు ఆఖరివాడు:

పరిశుద్ధ లేఖనాలలో వంశావళులన్నియు కూడా ఒక క్రమమైన వరుసలో వ్రాయబడ్డాయి. దేవుడు తన పుస్తములో క్రమము లేని విధంగా ఏది వ్రాయించడుగదా ఆది 5 చూడండి. ఆదాము యొక్క వంశావళి అని వ్రాయబడినది. 3వ వచనము నుండి ఆదాము తన పోలికలో కుమారుని కని అతనికి షేతు అని పేరు పెట్టెను. ఆ విధంగా మొదటి సంతానముగా వ్రాయబడినాడు. ఆదాము యొక్క స్వరూపంలోను, పోలికలోను పుట్టి షేతు ఒక వంశావళికి జనకుడుగా ఉన్నాడు. (ఇక్కడ మొదటి సంతానము పేర్లు మాత్రమే వ్రాయబడినవి. నోవాహు పేరు ఈ యొక్క గ్రంథం ముగించబడినది నోవాహు షేతు వంశావళిలో ఆఖరుగా జన్మించిన జ్యేష్టునిగా ఉన్నాడు. నోవాహు మొదటి కుమారుడు

అతని మిగిలిన ఇద్దరు కుమారులుకూడా మిశ్రమ సంతానముగా అతని వివాహము చేసుకున్న స్త్రీ (భార్య) కూడా యాపేతు నోవాహు యొక్క మొదటి కుమారునిగా ఉన్నాడు, అయినా అతడు ఆదాము యొక్క స్వరూపంగాని, పోలికగాని పొందలేదు. అందువలన ఆదాము వంశావళిలో అతనిపేరు చేర్చబడలేదు. గమనిస్తే అతని పేరు అతని ఇద్దరు తమ్ముళ్ల పేర్లకంటే చివరగా వ్రాయబడినది. (అది 5:32) నోవాహు ముగ్గురు కుమారులకు మూడు రకాల వంశావళులుగా వ్రాయబడినవి చూడండి. పరిశుద్ధ లేఖనాలు ఎలా వ్రాయబడినవో నోవాహు ముగ్గురు కుమారులనుండి భూమిమీద ప్రజలు విస్తరింపబడినారు. (ఆది 9:19) నోవాహు కుమారుల సంతానము వీరే (ఆది 10:1) నోవాహు యొక్క వంశావళి వ్రాయబడలేదు. ఎందుచేత? ఎందుకంటే నోవాహుకు పుట్టిన కుమారులు ఎవరు నోవాహు పోలికలోను, స్వరూపములోను ఎవరు పుట్టలేదు కాబట్టి కనీసం యాపేతు పేరైనా ఆదాము యొక్క వంశములో వ్రాయబడిలేదు.

గమనించండి నోవాహునకు మొదటి సంతానము అతనికి 500 సంవత్సరాల వయస్సులో కలిగెను. నోవాహుకు కుమారుడు కలుగుటకు 190 సంవత్సరముల ముందుగా నోవాహునకు ముందరి జ్యేష్టుడు జన్మించెను. ఇంతకాల వ్యవధి ఎందుకు ఉన్నది అనిపిస్తుంది. నోవాహు జన్మించే సమయానికి కనానీయులు గొప్ప ప్రభావము చూపుచుండిరి. నోవాహు తప్ప మిగిలిన వారు ఆ వలలో చిక్కపడ్డారు. అయితే నోవాహు నీతిగా జీవించుచు దేవుని మార్గములో నడచుచు షేతు వంశీయులలో దేవుని కృపకు పాత్రులైనవారిలో ఉండెను.

నోవాహుకు వివాహపు వయస్సు వచ్చేసరికి ఆయనకు ఒక్కరైనా షేతు సంతతి స్త్రీ లభించలేదు విలువలు తగ్గిపోతున్న ఆదినములలో షేతు సంతతివారి వలె జీవించు వారు అతి తక్కువ, కనానీయులవలె జీవించుట వారికి ఎంతో ఇష్టముగా ఉండేది. కనానీయుల మార్గం వీరికి ఎలా ఉండేదంటే వెలుగుతున్న దీపమునకు ఆకర్షించబడి ఆ మంటకు కాలి చనిపోయే మిడుతల్లా ఉండేది. వారికి కనానీయుల జీవిత విధానం ఒక హాలివుడ్ వెలుగు వలె ఉండేది. క్రైస్తవులనేకులకు లోకపు మార్గములు నేడు అలాగే ఉన్నవి. బైబిలు చెప్పుచున్నట్లు ఆ తరమువారి దుష్టత్వము, చెడుతనమును బట్టి దేవుడు వారిని నాశనం చేసెను. ఈ యొక్క చెడ్డ అలవాటు గల ప్రజల ప్రారంభము ఎనోషు కాలమునుండి ప్రారంభమయిని. యెహోవా నామమును తప్పైన రీతిగా ఈ కనానీ ప్రజలు వాడుట చూస్తాము. (ఆది 4:26) షేతు వంశీయులవలెనే కనాను ప్రజలు కూడా తమలో తాము మిశ్రమ వివాహము చేసుకొనుట ప్రారంభించిరి. సంకరజాతి ప్రజలు పుట్టుట ప్రారంభమైనది. మిశ్రమ జాతీయుల మధ్య వివాహము వలన కలిగిన ప్రజలలో మరింత


ఎక్కువ దుష్టత్వము, దుర్మార్గత పాపము పెరిగినది. ఇది సాతాను యొక్క తెలివైన పధకముగా ఉండి ఆదాము వంశీయులను నాశనం చేయాలని చూసింది. కాలము గడచిన కొద్ది దేవుడు హానోకును లేపి ఆతరము వారిని గురిఇంచి దేవుని తీర్పు గురించి ప్రవచించి ప్రకటించెను (యూదా 14:16) క్రమక్రమంగా మానవులలో చెడుతనము విస్తరించి గొప్పగా ఉండెను దేవుడు దానిని చూసి నోవాహు తరములో అంతము చేయచూసెను (ఆది 6:5,11)

నోవాహు యొక్క సోదరులు, సహొూదరీలు, మనుమలు, అత్తలు మేనళ్ళు, మేనకోడళ్ళు, ఇంకా ఇతర బంధువులు అందరు కూడా కనానీయుల చెడునకు దుష్టత్వము వైపు ప్రభావితం చెంది అపరాధములో పడి జారత్వము, అపవిత్రమైన అనేక కార్యములు జరిగించిరి. వారు అవటానికి షేతు సంతానముగా ఉన్నప్పటికి తమను తాము నీతి మార్గమున నిలువలేక నడవలేక దేవుని దుష్టికి కృపకు దూరస్థులైరి. వారు పడిపోయిన దేవుని కుమారులు, కుమార్తెలుగా ఉన్నారు. వారు సర్పసంతానపు మార్గమునందు కయీను మార్గంలో నడచిరి. వారు తమ పితరుడైన ఆదాము వంటి విశ్వాసమును చూపలేకపోయారు. అందువలననే వారెవ్వరు కూడా ఓడలోనికి ప్రవేశింపలేక పోయారు.

ఏదెలాగున్న నోవాహు మాత్రం దేవునితో నడచుట కొనసాగించెను. అప్పటికి అతని వయస్సు 500సం॥లు . ఇక తాను గృహస్త జీవితంనందు స్థిరపడాలని తన కుటుంబము పేరు నిలవాలని ఆలోచించెను. మనం చూసినప్పుడు ప్రతి తరములోను ప్రతి వంశములోను దేవునికి భయపడు ప్రజలుంటారు. అనగా కనానీయులలో, మిశ్రమ జాతి వారిలోను ఉండవచ్చును. షేతు వంశీయులలో మంచి నడవడిక లేని యెడల ఏం చెయ్యాలి? ఇతరులలోనుండి తాను సేవించుచున్న దేవుని నమ్మి సేవించుటకును దేవుని సత్యమునందు నడచుటకును ఇష్టపడిన వారిని వివాహం చేసుకొనవచ్చును. ఇది కొంతవరకు పర్మిషన్ విల్ ఆఫ్ గాడ్.

ఆలాగున నోవాహు ఒక అన్యురాలిని వివాహం చేసుకొనెను. తన జీవితమును చెరుపుకొనక హానోకు వలె నడచుచుండెను. తన చుట్టు నిండియున్న పాపమును బట్టి అతను లోబడక రాయివలెయుండెను. నీతి నియమములు తుడిచిపెట్టిన సమయంలో నోవాహు జీవితం ఒక రేడియం వెలుతురు వలె నీతిని ప్రకాశించుచుండెను (ఆది 6:9, 7:1)

గమనిక:- నోవాహు పెండ్లి చేసికొనినది నామా అనే ఒక కనానీయురాలిననే విషయం బైబిలు గ్రంథమున లిఖిత పూర్వకంగా వ్రాయబడలేదు (ఆది 4:22) బైబిలు గ్రంథమందు వంశావళిలో ఒక స్త్రీ పేరు వ్రాయబడినదంటే ఆమె యొక జీవితంలో ఒక గొప్ప సంఘటన ఖచ్చితంగా ఉంటుంది. (మత్తయి 1:5,16)


LINEAGE OF PURE ADAMIC FIRSTBORNS and their children.
[Noah was the last of the Pure Sethic Firstborns.]
ADAM
Age: 130
ABEL killed
SETH
Age: 105
ENOS
Age: 90
CAINAN
Age: 70
MAHAL-ALEEL
Age: 65
JARED
Age: 162
ENOCH
Age: 65
METHU-SALEH
Age: 187
LAMECH
Age: 182
NOAH
Age: 500
GENESIS 4:26
This verse does not apply to the Sethites who were sons and daughters of God. They never lost the revelation of the True Worship of God. The revelation was passed down from father to son.
This verse actually applies to the Cainites who, in two generations, strayed from what little truth that Cain had to the worship of evil.
CAIN
Satan's evil traits injected into CAIN — to bring about a corruption and an impersonation of the Adamic race - 1 John 3:12; Jude 7-11.
Around this period, the Cainic race began to profane the Name of Jehovah in their worship. - Genesis 4:26
EVIL INFLUENCE OF THE PEOPLE OF CAIN and THOSE OF THE MIXED SEEDS ON THE PURE SEEDS
They got worse and worse as time went on...
And God raised up Enoch to prophesy against them in his generation. - Jude 14-16
Wickedness of men's hearts increased to the extent that God had to destroy all such men from the face of the earth. - Genesis 6:5,11
Flood came — in the 600th year of Noah's life. - Genesis 7:11
...All people completely mixed in Noah's generation...
Though Noah married a Cainite/mixed seed, he did not corrupt his life. He walked with God and kept himself away from evil which was rampant in his generation. He, alone, was found righteous in the sight of God. No other pure seed in his generation lived as he had lived. See Genesis 6:8,9; 7:1.
JAPHETH HAM SHEM
Noah had 3 sons only; no daughters. They were born only after Noah was 500 years old.
Except for Noah, all pure seeds - including Noah's brothers and sisters - had fallen from the Grace of God when they went the way of the Cainites. They became fallen sons and daughters, and therefore, they were no longer righteous in the eyes of God though genetically pure.
SYMBOLS
Son and daughter who were pure.
Son and daughter who went and joined themselves to the people of Cain and those of the mixed seed in their carnal ways of life, such as idolatry, debauchery, etc. They were no more righteous in God's eyes.
Mrs. Noah, a Cainite or a hybrid.

నోవాహు తన తరము వారిలో ఒక ఖచ్చితమైన మంచివాడుగా ఉండి దేవునితో నడచుచుండెను (ఆది 6:9) ఈమాట చాలు నోవాహు ఎలాంటి వాడో చెప్పటానికి. అందువలన నోవాహు ఖచ్చితముగా దేవుని కృపకు పాత్రునిగా ఉండెను. (దయచేసి కృప అనే మాటను గురించి స్ట్రాంగ్స్ కంకాడెన్స్ 2580 పేజీ చూడండి కృప అనే పదము హెబ్రీ బాషలో "చెన్" దీని అర్ధము కృప, అనుగ్రహము, దయ, కటాక్షము అని ఇంకా 2603 "Chanan" inferian తక్కువైన To favour దయకు పాత్రమైన Best to implore ఎక్కడా వెలితి, కొదువలేని అని అర్థము. నీతి గలిగిన వాడిగానే ఖచ్చితమైన perfect వాడుగా ఉండెను. దేవుని మార్గంలో నడచుచుండెను Perfect అనుమాటకు హెబ్రీపదము 'temim' అనగా without blemish ఇంకా నోవాహును గురించి ఇంకా చెప్పాలంటే ఒక నిఖార్శయిన షేతు సంతానంగా ఉన్నాడు.

ఏదేమయినా కనానీయురాలైన స్త్రీతో వివాహం జరుగుట జరిగిన తరువాత నోవాహుకు ముగ్గురు కుమారులు కలిగెను. షేతు వంశావళిలోని జ్యేష్ఠ కుమారులందరు కుమార్తెలందరు కూడా షేతు సంతతి స్త్రీలనే వివాహం చేసుకొనిరి. దీనికి రెండు కారణాలు మనం చెప్పవచ్చు. అంతర వివాహం వలన జన్యుపరివర్తన జనుపరమైన ఇబ్బందులు ఎక్కువగా కలుగుతుంటాయి. అయితే నోవాహుకు కుమారులే తప్ప కుమార్తెలు లేరు. రెండు జలప్రళయం తరువాత ఒక క్రొత్తవైన సంతానములను వంశావళులను కలుగజేయాలని దేవుని సంకల్పమైవుండవచ్చు. (ఆది 9:19)

## 8. Litteral seed of Serpent, Spiritual seed of Satan:

సాతాను ఒక దానిని సృష్టింపలేదు, సృష్టి చేయుటలోను దానిపాత్ర ఏమీ వుండదు. అయితే దేవుడు సృష్టించిన దానిని చెడగొట్టటానికి, మలిన పరచాడినికి శక్తికలిగివుంటుంది. కయీను ఒక సర్పమానవుడు. శరీరకంగా సర్పము యొక్క కుమారుడైయున్నాడు. అయితే ప్రణాళికాపూర్వకంగా సాతాను కుమారుడైయుండెను. పౌలుగారు దీనినే పాపము యొక్క మనిషి అని (2థెస్స 2:3) యేసుక్రీస్తు వారు యూదా ఇస్కరయోతును ఈలాగున పిలచెను 'A Devil' 'అపవాది' (యోహాను 6:70). ఆదినములలో గల వేదాంతవేత్తలలో మీరు మీ తండ్రియైన అపవాది సంబంధులు అని చెప్పెను. (యోహాను 8:44) అవును దేవుని వాక్యము స్పష్టముగానే చెప్పెను, వారు తమ తండ్రియైన సాతాను ఆత్మను పొందియుండి సాతాను పోకడలు పొందుకొని యున్నారు.

## 9. The Missing Link తెగిన లింక్:

చార్లెస్ డార్విన్ చేత ఏర్పరచబడిన "జీవపరిణామ సిద్ధాంతము" దీనిని పూద్చలేక

పోయెను. జంతువులు చిన్న వాటనుండి పెద్దవి పరిణామం చెందినట్లు, కోతుల నుండి మానవులు ఏర్పడినట్లు చెబుతారు. అయితే బైబిలు చెప్పుచున్నది ప్రతి జీవికూడా విడివిడిగా ఒక దానికొకటి భిన్నంగా సృష్టిచేయబడినవి ఒక్క సర్పము మినహా మిగిలిన జంతువులన్ని కాలము ప్రారంభమైన తరువాత సృష్టించబడిన ప్రతిది ఇప్పటికి అలాగే కొనసాగుచున్నది. పక్షులు తమ కొరకు గుళ్ళను నిర్మించుకొని వాటిలో నివసిస్తు తమను పోలినవాటిని ఉత్పత్తి చేస్తాయి. తేనెటీగలయితే తమ కోసం మైనపుగదులను నిర్మించుకుంటాయి. అవి ఎప్పటికీ అలాగే నిర్మించుకొంటాయి. Beaver అనగా నీటిలో నివసించు ఒక జంతువు తన కొరకు నీటిలో నివాసం 'Dams' గా నిర్మించుకుంటాయి అయితే మానవుడొక్కడే తనకు కావలసిన దానిని ఏర్పరచుకొనగలవాడుగా ఉండెను.

## 10. సంకరణము: వ్యంధత్వము: మరణము:

మనము మనస్సున ఉంచవలసిన విషయం ఒకటుంది జంతువులకు మానవులకు గల ఒక గొప్ప తేడా వుంది. అది "ఆత్మ ప్రాణము" "Spiritual Soul" జంతువులు దీనిని కలిగిలేవు. జంతువులు నేరుగా భూమిపైన గల ధూళి నుండి చేయబడినవి. మానవుడేమో మొదటగా ఆత్మగా చేయబడినాడు అదికూడా దేవుని స్వరూపంలో చేయబడి ఇంకా నేలమంటితో చేయబడిన శరీరంతో ఉంచబడలేదు అటు తరువాత దేవుడు ప్రత్యక్షము కాబోవు రూపంగా (Theophony of God) (ఆది 1:26,27, 2:7) మరి సంకర (Hybrid) జంతువులకు వాటికి 'మరణమే' (వాటి ఫలింపలేని వ్యంధ్యమైన శరీరం ఎండిపోతుంది) మరి మానవుని విషయంలో దేవుడు ఎంతో శ్రద్ధతీసికొని మట్టితో చేసిన శరీరము కంటే విలువైన ప్రాణమునుంచెను. ఎప్పుడైతే మరణము మానవులకు సంప్రాప్తమయినదో అది ఒక ఆత్మ సంబంధమైన మరణముగా ఉండెను. (Spiritual sterility, unfruitfull, Dried up) దేవుని యొక్క పరిశుద్ధాత్మ నడిపిస్తూ ఫలింప చేస్తుంది. (యోహాను 6:63, 1పేతురు 3:18) దేవుని వాక్యమనేది నీరు మనలను జీవమువైపు నడుపుట ద్వారా ఆత్మ ఫలములు ఫలింపచేస్తుంది. యేసుక్రీస్తు 'ఒకడు నీటి మూలముగాను ఆత్మ మూలముగాను జన్మించకపోతే దేవుని రాజ్యములో ప్రవేశింపడని' చెప్పెను (యోహాను 3:5).

## 11. Fornication:

సాతానుచే ఆవహించబడిన సర్పము అవ్వను లోబరచుకొనుటకు వచ్చెను. మొదట ఆమెలో అనుమానపు బీజము నాటెను "దేవుడీలాగను చెప్పెనా...? (ఆది 3:1) దేవుడు చెప్పిన దానిని దానిలోని సత్యమును మన మెరుగుదము. దేవుని మాటలోని కొంత భాగమును మరోచోట వాడుటవలన. దేవుని యొక్క సత్యమును తప్పుగా మార్చినది అందువలన ఒక

ఖచ్చితమైన నిర్ణయము అనుమానాస్పదముగా మార్చబడినది. ఆ సమయములందు అవ్వ సర్పము యొక్క మోసములో పడిపోయి దాని మాటను నమ్మినది. “మీరు చావనే చావరు కాని దీనిని తిను దినమున మీకు కన్నులు తెరువబడును”. మీరు దేవతల వలె ఉందురు. మంచి చెడుల జ్ఞానం కలిగియుందురు. (అది 3:4,5) దీనిని ఆమె మనస్సున నాటెను (ఆమె హృదయం) ఆమె దానితో ఏకీభవించెను. ఆమె ఆత్మపరరముగా వ్యభిచరించుట వలన ఆమె దేవుని వాక్యముతో సర్పము యొక్క అబద్ధమును (Hybrodized) కలిపెను అటుతరువాత శారీరకంగా వ్యభిచరించుట వలన మరణము లోకము నందు ప్రవేశించెను.

అవ్వ ఆత్మపరముగా సర్పముతో వ్యభిచరించుట జరిగింది. అదేలాగంటే ఎ) ఆమె దేవుడు మంచి చెడుల జ్ఞానము నిచ్చు చెట్టును గురించి చెప్పిన దాని నుండి కొంత భాగమును వదలి వేయుట చేసింది (నమ్మలేదు) బి) ఆమె వాక్యమునకు కొంత కలిపినది – దానిని “ముట్టవద్దని” దేవుడు చెప్పెనని సి) ఆమె దేవుని వాక్యమునుండి కొంత భాగమును మార్చినది – Thou, shalt surely die to lest you die అను మాటను అనగా ఖచ్చితమైన ఆజ్ఞను నిబంధనలతో కూడిన ఆజ్ఞగా మార్చెను.

అవ్వచేసిన పని నేడనేకమంది క్రైస్తవులు ఇలాగే వున్నారు. మత సంబంధ పెద్దలు తమ సొంత భావనలు అలవాట్లు దేవుని వాక్యముతో కలుపుచున్నారు. వాక్యమును మార్చుచూ అనేక మలుపులు గల తాత్పర్యములను చెబుతున్నారు. వారు నమ్ముచున్నదానికి వారు బోధించేదానికి పొంతన లేనిదిగా చేస్తూ దేవుని వాక్యమును తృణీకరిస్తూ లేఖనాలలోని సత్యాలను మరుగు పరుస్తున్నారు.

## 12. Laws Not Persons: వ్యక్తులు కాదు ఆజ్ఞలు:

దేవుని యొక్క వాక్యమును గురించిన ఆత్మీయ అవగాహన లేకపోవుట వలనను లవోదికియ సంఘకాలపు దూతయైన (William M. Branham) బోధించినట్లుగా అంత్యకాల వర్తమానములో నున్న విశ్వాసులు ఏదేను మధ్యనున్న ఆ రెండు చెట్లు ఒకటి యేసుక్రీస్తని రెండవది సాతాను అని లేక యేసుక్రీస్తు మరియు సర్పము అని. కొందరు అవ్వ మరియు సర్పమని లేక అవ్వ మరియు యేసుక్రీస్తని అనేక అబద్ధ బోధలు వారివారి ఆలోచనలను బట్టి లేఖనాలలోని పదములకు వారిచ్చు ఆలోచనలు ఆ సంబద్ధమైనవిగా ఉన్నాయి.

ఆది 2:9 నందు ఆ రెండు వృక్షములు ఒక దాని ప్రక్కను మరొకటి ఉన్నట్లుగా వ్రాయబడలేదు. అంతేకాక ప్రభువైన యేసుక్రీస్తు ఇంకనూ జన్మించలేదు. ఆయన సమయం రాలేదు కనుక ఆయన ముందుగా చెట్టుగా ఉండలేదు. ఆది 2:9 చెప్పుచున్నది చూస్తే

రెండు ఆజ్ఞలుగా ఉండి మానవుల యొక్క లైంగిక అవయవములు పై అధికారం కలిగించునవిగా ఉండెను. ఆ శరీర భాగములు మానవుల శరీరమునందు మధ్యలో (తోట మధ్యలో) జీవ వృక్షమనగా దేవుని యొక్క మార్గముగాను దైవికమైన సత్యముగాను దేవుడు నిత్యజీవముకొరకై ఏర్పరచినదిగా ఉండెను. సామె 3:18 చెప్పుచున్నట్లుగా "అది జ్ఞానము, వచనం 13,19 దేవుని జీవవాక్యము చేత శుద్ధీకరించగలదిగా ఉండెను. అది జీవ వృక్షముగా వున్న దానిని గట్టిగా పట్టుకొని దాని వలన కలుగు సుఖసంతోషములు పొందుకొనుచు ఉండవలెను.

## 13. ఆహ్లాదకరమైనట్టి రమ్యమైన – జ్ఞానము: (Plea Sant - Wise):

ఆది 3:6 "కన్నులకు రమ్యమైనదిగాను జ్ఞానమిచ్చునదిగాను ఉండెను." ఆలోచన చేయండి తినవద్దని చెప్పిన చెట్టుఫలము ఎక్కడైనా ఒకనికి జ్ఞానము నిచ్చునా? 'జ్ఞానము' అను పదమునకు అర్థము వివేకమును – నిర్ణయము తీసుకొను శక్తిగలదిగాను ఉండును. ఈ పదము వాడినపుడు సుదూరముగా జరుగబోవు దానిని సూచించునదిగా ఉన్నది. బబులోను నుండి వ్యాపించిన బహు దేవతారాధకులు. ఒక గొప్ప జ్ఞానవము పొందుటకు స్త్రీ పురుషులు కలయిక (sex) ప్రాముఖ్యముగా జరగాలని నమ్ముతారు. ఈవిదంగా స్త్రీ పురుషుల రతి క్రియలకు ప్రాముఖ్యత నిస్తూ రావడం వలన క్రమక్రమంగా వ్యభిచారము ప్రభలినది. అందువలన పౌలుగారు రోమీయులకు వ్రాసిన పత్రికలో మానవులు సృష్టికర్తను మరచి సృష్టిని పూజించుట తగదని చెప్పెను. అది మొదలుకొని సర్పము ద్వారా పలికిన అబద్ధమును బట్టి సెక్స్‌లో పాల్గొనుట వలన జ్ఞానము కలుగుతుందని ఆ అనుభవమును పొందాలని దాని ద్వారా ఏదో పొందుకుంటామని ఆలోచన చేస్తారు. పెద్దలు, చిన్నలు, యౌవనస్తులు, టీనేజర్స్ ఇలాంటి ఆలోచన కలిగి చెడువైపు నడచుచున్నారు.

రమ్యము (Pleasant) అనుపదము నకు హెబ్రీ భాషలో (Taavah) అర్థము (alonging by implication. a delight, dointly, desire, greedy, lusting) ఈ పదము సరిగా (Food, desire, wise) అను మాటలకు సమానంగా ఎదురు నిలుచును. అవ్వ చూసినపుడు ఆహారమునకు మంచిదిగాను, కన్నులకు రమ్యమైనదిగాను, వివేకమిచ్చునదిగా అనిపించినది (1యోహాను 2:16)

## 14. లైంగిక కలయిక:

వివాహము అన్ని విషయములలో ఘనమైనది. పానుపు నిష్కల్మషముగాను వుండవలెను. (హెబ్రీ 13:4) దేవుడు స్త్రీ పురుషులిరువురిని శరీరకంగా భిన్నంగా చేసినప్పటికి ఒకకొకరు తోడుగా ఉండులాగున చేసెను. (They were created sexually differ-

ent so that they could procreate by physical union) సృష్టి చేయబడిన మిగిలిన అన్ని జంతు జలములవలెనే మానవులనుకూడా రెండు వేరు వేరు శరీరాలుగా చేసి తరువాత ఒకటిగా మారి ఏకమై పిల్లలను కనునట్లుగా నిర్మించెను. శరీర కలయిక అనునది పునరుత్పత్తి విషయమై ఏర్పరచినదే కాని శరీర కోర్కెల నిమిత్తము కాదు. ఆదాము అవ్వలు ఇరువురూ జీవపు కాలమున (నియమించబడిన) జీవవృక్షఫలములు తినవలసి వున్నది. దానివలన కుమారులను కుమార్తెలను దేవుని నిర్ణయాను సారముగా ఇది జరుగవలసియుండెను. అయితే అవ్వ సర్పము యొక్క మెల్లని మాటలను విని దాని మాటలలో పడిపోయి తినవద్దని చెప్పిన చెట్టు ఫలములు (చెరుపునట్టి జ్ఞానమును) చూసి అవి కన్నులకు రమ్యమైనదిగాను ఆహారమునకు మంచిదిగాను, వివేకమునిచ్చువి అని నమ్మి వాటినితినెను. ఆ జ్ఞానము కావాలని తన మనస్సున ఇష్టపడినది. ఆమె చేసిన దానిని బట్టి గ్రహించిన దానిని బట్టి ఆలా కోరుకున్నది అయితే ఆమె మోసపోవుచున్నానని అనుకోలేదు, గ్రహింపులేదు. అలా ఆమె జ్ఞానమును పొందుకొనుచున్నానని తలంచినదిగాని ఆమె సర్పముతో వ్యభిచరించు చున్నానని గ్రహించలేదు.

అలా పడిపోయిన తరువాత మానవజాతి ఏర్పరచబడటం ప్రారంభమైనది నేటికిని తమ కోర్కెల నిమిత్తము మానవులు ఇలాగు చేయుట, జరుగటం మనం చూస్తున్నాము. మీరు ఎప్పుడైనా జంతువులలో శరీరపు (లైంగిక) కోర్కె నిమిత్తం కలయిక జరుగుట చూస్తున్నామా? అని తాము బిడ్డలను కను సమయమందే అవి కలుస్తాయి అయితే మనుష్యులు జంతువుల కంటే హీనంగా దేవుని ప్రణాళికకు వ్యతిరేకముగా జీవించుట చూస్తున్నాము.

**15. The Serpent Mate:** దేవుడు ప్రతి దానిని జతలుగా ఏర్పరచెనని మనం ఎరుగుదుము. మరి సర్పము యొక్క జత ఏమైనది. పాపము చేసి సర్పముతో పాటే శపించబడినదై పాముల యొక్క జాతిలోకి మారిందా?

అవును సర్పముతో పాటు దాని జత కూడా పాముగా మారి అవి వాటిని పోలిన జీవులను ఉత్పత్తి చేయుటకు మారినది. మోషేను వ్యతిరేకించి దేవుని ఆజ్ఞను మీరిన కోరహు, దాతాను, అబిరాములు లేచినపుడు వారి భార్యలను కూడా శిక్షించెను. (సంఖ్యా 16:27,31,32) దానియేలు 6:24 చదవండి.


**60,000-year-old skeleton shows primitive man could talk**

TEL AVIV — Archaeologists in Israel have unearthed a 60,000-year-old Neanderthal skeleton that indicates, for the first time, that the primitive hominids were anatomically able to talk.

Elsewhere in Israel, other scientists have turned up the skeleton of a more advanced hominid who was anatomically identical to present-day humans but who, paradoxically, lived 30,000 years before the Neanderthal.

This find seems to confirm a similar discovery last year whose validity and meaning have been questioned.

Together, the two most recent discoveries appear to answer some questions about human origins while raising others.

Among the tantalising possibilities is that Neanderthal man and the more advanced, anatomically modern human could talk to each other.

The latest Neanderthal discovery, made at Kebara cave in Israel by Israeli and French scientists, is that of a skeleton containing a hyoid bone, which lies between the chin and larynx.

The small, U-shaped bone anchors the muscles that move the tongue, lower jaw and larynx.

Never before had a Neanderthal skeleton been found with this key bone in place, said Dr Baruch Arensburg of the Department of Anatomy and Anthropology at Tel Aviv University.

Dr Arensburg is the chief author of a paper describing the discovery in Thursday's issue of the British journal, Nature.

In shape, size and position, he said, the Neanderthal hyoid bone is identical to that of modern humans and indicates that the anatomy of speech was the same in both, and that they could speak in the same way.


Whether they actually did is still unknown, Dr Arensburg and other scientists say, because it is unknown whether the Neanderthal brain could handle speech. — NYT.


## మా ప్రచురణలు (తెలుగులో)

- ఇరువురు ఏక శరీరమై యుందురు
- ఆది పాపము
- దేవుని పోలిక - స్వరూపము

## రానైయున్న ప్రచురణలు

- ఆదాము పాపము
- వాక్యము




**To order, Please write to:**




**PROPHETIC*REVELATION**
**Ghim Moh Estate Post Office Box 333**
**Republic of Singapore 912742**